11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 48 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా మంగళవారం 30 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 48 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, TUE 30 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఒకేసారి 52 ఉపగ్రహాలను ప్రయోగించిన రష్యా

- నింగిలోకి దూసుకెళ్లిన సోయుజ్-2.1ఎ రాకెట్
- యూఏఈ కోసం ప్రత్యేక విద్యా ఉపగ్రహం ప్రయోగం
- భూమిని పర్యవేక్షించేందుకు రెండు కీలక శాటిలైట్లు
- నౌకల కదలికలను గుర్తించేందుకు వ్యవస్థ విస్తరణ



పెన్ పవర్ డెస్క్:రష్యా అంతరిక్ష పరిశోధన సంస్థ మరో భారీ ప్రయో గాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. సోమవారం వోస్టోక్నీ కాస్మోడ్రోమ్ నుంచి సోయుజ్–2.1ఎ వాహకనౌక ద్వారా ఒకేసారి 52 ఉపగ్రహాలను విజయవంతంగా

వివరాలు 2లో..



# ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం...

- ప్రజాభీష్టం మేరకు జిల్లాల పునర్వ్యవస్థీకరణకు క్యాబినెట్ ఆమోదం
- మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు నిర్ణయం
- అన్నమయ్య జిల్లా పేరు యథాతథం, జిల్లా కేంద్రం మదనపల్లెకు మార్పు
- మొత్తం 24 కీలక అంశాలపై చర్చించి ఆమోదించిన మంత్రివర్గం
- జనవరి 1 నుంచి కొత్త మార్పులు అమల్లోకి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్ర బాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేసినట్లు మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల స్వరూపాన్ని మార్పులు, చేర్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయని వివరించారు.

సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో మార్పులు జరిగాయని, 9 జిల్లాలను యథాతథంగా కొనసాగించనున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం ప్రాంతాలను కలిపి ఒక మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. అలాగే, బనగానపల్లె, అడ్డరోడ్డును కొత్త రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉన్నప్పటికీ, జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తున్నట్లు ప్రకటించారు. పెనుగొండ పేరును 'వాసవీ పెనుగొండ'గా మార్చే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది.గత ప్రభుత్వం ఎలాంటి శాస్త్రీయత, ప్రజాభిప్రాయం లేకుండా జిల్లాల విభజన చేపట్టిందని, దానివల్ల తలెత్తిన సమస్యలను ఇప్పుడు సరిదిద్దుతున్నామని మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ విమర్శించారు. పారదర్శకంగా వ్యవహరించి ఉంటే ఈ గందరగోళం ఉండేది కాదన్నారు. పోలవరం పరిసర ప్రాంతాలతో పాటు, రాయచోటిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అనగాని తెలిపారు.మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలులో వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనకు రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, కొప్పర్తి, ఓర్వకల్లు వంటి ప్రాంతాలకు పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రహదారి నిర్మాణం జరుగుతోందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి పూర్తి సహకారం అందుతోందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా కాకుండా, పథకాలకు మహనీయుల పేర్లు పెడుతున్నామని, ఈ అంశంపై కూడా క్యాబినెట్‌లో చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పాటు, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం, విశాఖపట్నంలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు వంటి ఇతర కీలక నిర్ణయాలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## ఏపీలో నేరాలు బాగా తగ్గాయి

### డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా

- పోలీసు శాఖ ఎంతో పురోగతి సాధించిందన్న డీజీపీ
- పోలీసింగ్ వ్యవస్థను ఆధునికంగా మారుస్తున్నామని వెల్లడి
- మావోల కార్యకలాపాలను కూడా కట్టడి చేస్తున్నామన్న డీజీపీ



పెన్ పవర్ డెస్క్:గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. 2025 సంవత్సరానికి సంబంధించి పోలీసుల పనితీరుపై రూపొందించిన ప్రత్యేక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డీజీపీ, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ మంచి పురోగతి సాధించిందని తెలిపారు.ప్రత్యేకంగా మహిళల భద్రత విషయంలో పోలీసుల చర్యలు ఫలితాలు ఇచ్చాయని డీజీపీ చెప్పారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో, వేధింపుల కేసులను వేగంగా పరిష్కరించడంలో పోలీసులు మరింత

వివరాలు 2లో..

## పాకిస్థాన్ లో కొత్త టెర్రరిస్ట్ లీడర్..

### హఫీజ్, మసూద్ పనికిరారని భావిస్తున్న పాక్ ప్రభుత్వం

- ముఖాలు మార్చుకుంటున్న పాకిస్థాన్ టెర్రరిజం
- తెరపైకి కొత్త ఉగ్ర నేత యాకూబ్ షేక్
- యాకూబ్ ను 2012లోనే ఉగ్రవాదిగా గుర్తించిన అమెరికా



పెన్ పవర్ డెస్క్:భారత్‌పై ఉగ్రదాడుల పన్నాగాలకు వేదికగా మారిన పాకిస్థాన్... పేర్లు మారుస్తూ, ముఖాలు మార్చుకుం టూ ఉగ్రవాదాన్ని కొనసాగిస్తూనే ఉంది.'ఆపరేషన్ సిందూర్' తర్వాత పరిస్థితులు కొంత మారినట్టు కనిపించినా, వాస్తవం మాత్రం మరోలా ఉంది. ఒకప్పుడు భారత్‌కు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులుగా ఉన్న హఫీజ్ సయీద్, మసూద్ అజార్ వంటి వాళ్లు ఒక్కసారిగా

వివరాలు 2లో..

## పాక్ ఆర్మీపై బలూచిస్థాన్ సాయుధుల మెరుపుదాడులు...

# 15 మంది సైనికుల మృతి

- బలూచిస్థాన్‌లో భీకర దాడులు
- పలు ప్రాంతాల్లో సైనిక స్థావరాలే లక్ష్యం
- దాడులకు బాధ్యత వహించిన బీఎల్ఏ, బీఎల్ఎఫ్, బీఆర్జీ సంస్థలు
- సీపెక్ మార్గంలో సైనిక వాహనంపై రిమోట్ కంట్రోల్ బాంబు దాడి
- బలూచిస్థాన్ స్వాతంత్ర్యం కోసమే దాడులని ప్రకటించిన బలోచ్ గ్రూపులు



వివరాలు 2లో..

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం

- అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా
- బంగ్లాదేశీయులు ఇక్కడి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం
- అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా భావిస్తోందని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబా టుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల

వివరాలు 2లో..

## ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మంతెన సత్యనారాయణ రాజు

- ప్రకృతి వైద్య సలహాదారుగా సత్యనారాయణ రాజు నియామకం
- ప్రభుత్వ సలహాదారుడిగా పోచంపల్లి శ్రీధర్ రావు
- రెండేళ్ల పాటు పదవుల్లో కొనసాగనున్న మంతెన, శ్రీధర్ రావు



పెన్ పవర్ డెస్క్:ప్రకృతి వైద్య రంగంలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా ఆయనను నియమిస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసింది. ఇకపై ఏపీలో ప్రకృతి వైద్య విధానాల ప్రోత్సాహం, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య విధానాల రూపకల్పనలో డాక్టర్ మంతెన ప్రభుత్వానికి సలహాలు అందించనున్నారు.మంతెన సత్యనారాయణ రాజు గత కొన్ని దశాబ్దాలుగా ప్రకృతి వైద్యాన్ని ప్రజల జీవితాలకు

వివరాలు 2లో..

## వరల్డ్ ర్యాపిడ్ చెస్‌లో మెరిసిన తెలుగు తేజాలు..

### హంపి, అర్జున్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు

- వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు
- కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసిలకు సీఎం చంద్రబాబు అభినందనలు
- విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయుడిగా అర్జున్
- హంపికి పలువురు ఏపీ మంత్రులు, అర్జున్‌కు బండి సంజయ్ ప్రశంసలు

వివరాలు 2లో..





## రిటైర్మెంట్ హోమ్ లో మంటలు.. ఇండోనేసియాలో 16 మంది వృద్ధుల మృతి

- మరో 15 మందిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది
- బాధితులకు మనాడోలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స
- నార్త్ సులవేసి ప్రావిన్స్ లో విషాదం



పెన్ పవర్ డెస్క్:ఇండోనేషియాలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. నార్త్ సులవేసి ప్రావిన్స్ లోని ఓ రిటైర్మెంట్ హోమ్ లో అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడడంతో 16 మంది వృద్ధులు సజీవదహనమ య్యారు. సోమవారం నార్త్ సులవేసి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మనాడోలోని ఓ రిటైర్మెంట్ హోమ్ లో ఆదివారం రాత్రి మంటలు ఎగిసిపడ్డాయి.

వివరాలు 2లో..

## ఐబొమ్మ రవి కేసులో వెలుగులోకి వచ్చిన మరో కోణం!

- ఐబొమ్మ రవి కేసులో దర్యాప్తు మరింత ముమ్మరం
- ప్రహ్లాద్ అనే వ్యక్తి డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసిన రవి
- బెంగళూరులో ఉన్న ప్రహ్లాద్‌ను పిలిపించి విచారించిన పోలీసులు






పెన్ పవర్ డెస్క్:సినీ పరిశ్ర మను కుదిపేసిన ఐబొమ్మ పైరసీ వెబ్‌సైట్ కేసులో దర్యాప్తు రోజురో జుకూ మరింత లోతుగా వెళ్తోంది. ఐబొమ్మ నిర్వాహ కుడు

వివరాలు 2లో..

## అమెరికా రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలంగాణ యువతుల మృతి

- కాలిఫోర్నియా రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం
- కడియాల భావన, పుల్లఖండు మేఘన దుర్మరణం
- మృతుల స్వస్థలం మహబూబ్ నగర్ జిల్లా గార్ల మండలం

పెన్ పవర్ డెస్క్: అమెరి కాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. కాలిఫో ర్నియా రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగా ణకు చెందిన ఇద్దరు యువ తులు దుర్మరణం చెందారు.





వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఒంటరి మహిళలకు సాధికారత ఎప్పుడు

భారతీయ సమాజంలో భర్తను కోల్పోయిన మహిళలు, వివాహం కాని మహిళలు, విడాకులు పొందిన లేదా విడిపోయిన మహిళలు, వదిలివేయబడిన మహిళలను చారిత్రకంగా అశుభంగా భావించే దురాచారం బలంగా వేళ్లూనుకుంది. పితృస్వామ్య వ్యవస్థలో మహిళ సామాజిక గుర్తింపు ప్రధానంగా ఆమె వివాహ స్థితితోనే ముడిపడి ఉండటమే ఈ భావనకు మూలం. దీని ఫలితంగా ఒంటరి మహిళలు సామాజిక, ధార్మిక కార్యక్రమాల నుంచి బహిష్కరణకు గురవుతూ, వారి వేషధారణ, ప్రవర్తన, జీవనశైలిపై అనవసర ఆంక్షలు ఎదుర్కొంటున్నారు. సతీసహగమనం వంటి అమానవీయ ఆచారాలు నిషేధించబడినప్పటికీ, వివక్ష మాత్రం రోజువారీ జీవితంలో సూక్ష్మంగా కానీ బలంగా కొనసాగుతోంది. తెలంగాణ ప్రభుత్వం 2014లో నిర్వహించిన కుటుంబ సర్వే ప్రకారం, రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల మంది ఒంటరి మహిళలు ఉన్నారు. కొత్త పథకాల నిర్వచనాల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 30 ఏళ్లు, పట్టణాల్లో 35 ఏళ్లు దాటిన వివాహం కాని మహిళలను కూడా కలిపితే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. అయినప్పటికీ, ఇది ప్రజా విధానాలు, అభివృద్ధి చర్చల్లో తరచూ నిర్లక్ష్యం చేయబడుతున్న పెద్ద సామాజిక వర్గం. ఒంటరి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల మూలాలు పితృస్వామ్య సామాజిక నిర్మాణంలోనే ఉన్నాయి. మహిళ విలువను ఆమె భర్తతో ఉన్న సంబంధం ఆధారంగా కొలిచే పరిస్థితుల్లో, ఆ సంబంధానికి బయట ఉన్న మహిళలను సమాజం సాధారణానికి భిన్నంగా చూస్తుంది. దీని వల్ల వనరులపై హక్కులు తగ్గుతాయి, ఆస్తి, న్యాయ హక్కులు బలహీనపడతాయి. ఆర్థిక అసురక్షితత, సామాజిక ఒంటరితనం, మానసిక ఒత్తిడి ఒకదానికొకటి బలపరుస్తూ వీరి జీవితాలను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్ర చరిత్రలో, ఒంటరి మహిళలు ఇప్పటికీ వినిపించని స్వరాలుగానే ఉన్నారు. చాలామంది భద్రతలేని, తక్కువ జీతాల అసంఘటిత ఉపాధులకే పరిమితమవుతుండగా, కుటుంబ సంరక్షణ బాధ్యతలు మొత్తం వారి మీదే పడుతున్నాయి. స్థిర ఆదాయం లేకపోవడం వల్ల పేదరికం నుంచి బయటపడడం కష్టమవుతోంది.

అవసరమైన పత్రాలు, సరైన అవగాహన లేకపోవడం, సామాజిక వివక్ష, వారి తరపున మాట్లాడే వ్యక్తి లేకపోవడం వంటి కారణాలతో పెన్షన్‌లు, ఆరోగ్య సేవలు, నివాస సదుపాయాలు వంటి ప్రభుత్వ ప్రాథమిక సంక్షేమ సేవలకే పొందడమనేది కూడా పెద్ద సవాలుగా మారుతోంది. ఒంటరి మహిళల గౌరవాన్ని కాపాడాలంటే కేవలం ఆర్థిక సహాయం సరిపోదు. సమాజపు దృక్పథంలో మార్పు రావలిసిన అవసరం ఉంది. ఈ వాస్తవాలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన చర్యలు చేపట్టింది. 2025లో ఆసరా పథకం క్రింద ఒంటరి మహిళల పెన్షన్‌ను నెలకు రూ. 4,000కి పెంచింది. ఇది వారికి కీలక ఆదాయ సహాయంగా నిలుస్తోంది. అంతేకాకుండా, స్వావలంబనను ప్రోత్సహించే దిశగా ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా అర్హులైన మైనారిటీ మహిళలకు ఒకసారి రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇది చిన్న వ్యాపారాలు, సూక్ష్మ ఉపాధులకు దోహదపడే చర్యగా మారింది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలు బలోపేతం అవుతూ, ఒంటరి మహిళలకు రుణాలు, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక అవగాహన, మార్కెట్ అనుసంధానాన్ని అందిస్తున్నాయి. ఆరోగ్య పథకాలు, పోషకాహార కార్యక్రమాలు, షీ- టీమ్ వంటి భద్రతా చర్యలు వారి గౌరవం, భద్రతపట్ల ప్రభుత్వ నిబద్ధతను చూపిస్తున్నాయి. అయితే పెన్షన్‌లు తాత్కాలిక ఉపశమనానికే పరిమితమవుతుండగా, అవగాహన లోపం, సామాజిక వివక్ష వల్ల చాలామంది లబ్ధి పొందలేకపోతున్నారు. చిన్న వ్యాపారాల స్థిరత్వానికి నిరంతర మార్గదర్శకత్వం, మార్కెట్ మద్దతు అవసరంబీ అలాగే ఒంటరి మహిళల మానసిక ఆరోగ్యానికి ఇంకా తగిన ప్రాధాన్యం లభించడం లేదు. ఒంటరి మహిళల సాధికారత అనేది కేవలం సంక్షేమ అంశం కాదుబీ అది అభివృద్ధికి కీలక అంశం. ఆర్థికంగా స్వతంత్రమైన మహిళ తన కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్తుంది, పిల్లల భవిష్యత్తులో పెట్టుబడి పెడుతుంది, సమాజాన్ని బలోపేతం చేస్తుంది. ఆమె సాధికారత రాష్ట్ర ఆర్థిక, సామాజిక నిర్మాణంపై బహుళ ప్రభావాన్ని చూపుతుంది. సమగ్ర అభివృద్ధికి ఆదర్శంగా నిలవాలని ఆశిస్తున్న తెలంగాణ రాష్ట్రం, ఒంటరి మహిళల కోసం ప్రత్యేకమైన, సమగ్ర విధాన రూపకల్పన చేయాల్సిన అవసరం ఉంది. సామాజిక భద్రత, ఆర్థిక సాధికారత, న్యాయ పరిరక్షణ, కౌన్సెలింగ్ సేవలు, ఆరోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి, వివక్షను ఎదుర్కొనే చర్యలు అన్నీ ఒకే చట్రంలో ఉండాలి. చవకైన నివాసాలు, సురక్షిత ప్రజా స్థలాలు, అందుబాటులో ఉన్న న్యాయ సహాయం, లక్ష్యబద్ధమైన ఉపాధి కార్యక్రమాలు ఈ విధానానికి పునాది కావాలి. ఒంటరి మహిళల సాధికారత ఒక భిక్షకాదు అది వారి హక్కు, న్యాయం, సమానత్వానికి సంబంధించిన అంశం.తెలంగాణ అభివృద్ధి నిజంగా అర్థవంతంగా మారాలంటే, ఒంటరిగా నిలబడాల్సిన పరిస్థితుల్లో ఉన్న ఒక్క మహిళ కూడా వెనుకబడకూడదు.

# అమెరికా రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలంగాణ యువతుల మృతి

- మొదటి పేజి తరువాయి

మృతులను మహబూబ్ నగర్ జిల్లా గార్ల మండలానికి చెందిన కడియాల భావన (24), పుల్లఖండు మేఘన (24)గా గుర్తించారు. ఉన్నత విద్య, ఉద్యోగాల నిమిత్తం వారు అమెరికాకు వెళ్లారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. అక్కడి స్థానిక అధికారులు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో వారి కుటుంబ సభ్యులు విషాదంలో మునిగపోయారు. వారి రోదన స్థానికులను కలచివేస్తోంది.

# వరల్డ్ ర్యాపిడ్ చెస్‌లో మెరిసిన తెలుగు తేజాలు..

ఫిడే వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు సాధించిన తెలుగు క్రీడాకారులు కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసిలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. సోమవారం నాడు ఎక్స్ వేదికగా ఆయన ఇద్దరు క్రీడాకారులను ప్రత్యేకంగా ప్రశంసించారు.కోనేరు హంపిని ఉద్దేశించి చంద్రబాబు స్పందిస్తూ, "ఒక్క ఫలితంతో ఛాంపియన్లను అంచనా వేయలేం. అత్యున్నత స్థాయిలో పదేపదే పోటీపడే ధైర్యమే వారిని నిలబెడుతుంది. ప్రపంచ వేదికపై కాంస్యం సాధించడం మీ నైపుణ్యానికి నిదర్శనం. మీ ప్రయాణం, నిలకడ దేశంలోని లక్షలాది మందికి స్ఫూర్తినిస్తుంది" అని పేర్కొన్నారు.అదేవిధంగా అర్జున్ ఎరిగైసిని కూడా ఆయన కొనియాడారు. "పురుషుల్లో గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారత క్రీడాకారుడిగా అర్జున్ నిలిచారు. తెలంగాణ బిడ్డ అయిన అర్జున్, భారత చెస్ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేర్చారు" అని చంద్రబాబు అన్నారు.

మరోవైపు, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి, హోం మంత్రి వి. అనిత, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ ఎ. రవి నాయుడు కూడా హంపికి శుభాకాంక్షలు తెలిపారు. హంపి ఇప్పటికే ఈ ఛాంపియన్‌షిప్‌లో

ఐదు పతకాలు సాధించిందని, ఆమె మహిళా క్రీడాకారులందరికీ స్ఫూర్తిదాయకమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా అర్జున్‌ను అభినందించారు. తెలంగాణ గడ్డకు గర్వకారణంగా నిలిచిన అర్జున్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా హంపిని కూడా అభినందించిన బండి సంజయ్, ఆమె దేశం గర్వపడేలా చేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు.

## పాక్ ఆర్మీపై బలూచిస్థాన్ సాయుధుల మెరుపుదాడులు...

# 15 మంది సైనికుల మృతి

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని వారాలుగా బలోచ్ వేర్పాటువాద సాయుధ గ్రూపులు జరిపిన వరుస దాడుల్లో కనీసం 15 మంది పాకిస్థానీ సైనికులు మరణించారు. ప్రావిన్స్‌లోని కెచ్, పంజ్‌గూర్, తుర్బాత్, సురబ్, నసీరాబాద్ వంటి పలు ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయి. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ), బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్), బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) అనే మూడు సంస్థలు ఈ దాడులకు బాధ్యత వహిస్తున్నట్లు సోమవారం స్థానిక మీడియా వెల్లడించింది. డిసెంబర్ 23న కెచ్ జిల్లాలోని తేజాబన్ ప్రాంతంలో పాక్ ఆర్మీ పోస్టుపై తమ ఫైటర్లు దాడి చేసి ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్ఏ ప్రతినిధి జీయండ్ బలోచ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆటోమేటిక్ ఆయుధాలు, గ్రెనేడ్ లాంచర్లతో ఈ దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 25న చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపెక్) మార్గంలో సైనిక వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని రిమోట్ కంట్రోల్ బాంబును పేల్చినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు చనిపోగా, మరో నలుగురు గాయపడ్డారని వెల్లడించారు. అలాగే, తుర్బాత్‌లో పాక్ సైన్యం వినియోగిస్తున్న కమ్యూనికేషన్ టవర్‌ను ఆదివారం పేల్చివేసినట్లు 'ది బలూచిస్థాన్ పోస్ట్' పేర్కొంది.

మరోవైపు, డిసెంబర్ 27న సురబ్ జిల్లాలోని ఆర్‌సీడీ హైవేపై వాహనాలను అడ్డగించి, సైందక్ మైనింగ్ ప్రాజెక్టుకు చెందిన ట్రక్కులకు భద్రతగా

వస్తున్న కాన్వాయ్‌పై దాడి చేసినట్లు బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) ప్రకటించింది. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు మరణించినట్లు ఆ సంస్థ ప్రతినిధి మేజర్ గ్వాహ్రామ్ బలోచ్ తెలిపారు. నసీరాబాద్ జిల్లాలో శనివారం రాత్రి పాక్ సైనిక కాన్వాయ్‌తో తమ ఫైటర్లకు గంటపాటు ఎదురుకాల్పులు జరిగాయని, ఈ ఘటనలో ఇద్దరు సైనికులు మరణించారని బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) ప్రకటించింది. బలూచిస్థాన్ స్వాతంత్ర్యం వచ్చేవరకు ఇలాంటి దాడులు కొనసాగిస్తామని ఆ సంస్థ స్పష్టం చేసింది.

# పాకిస్థాన్ లో కొత్త టెర్రరిస్ట్ లీడర్..

- మొదటి పేజి తరువాయి

వార్తల నుంచి మాయమయ్యారు. వారంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇదే సమయంలో పాకిస్థాన్ మరో కొత్త ఉగ్ర నేతను ముందుకు తెచ్చిందన్న ఆరోపణలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో చర్చకు వస్తున్నాయి.ఆ కొత్త ఉగ్ర నేత పేరు ఖారీ మొహమ్మద్ యాకూబ్ షేక్. లష్కరే తోయిబా నుంచి ఉగ్ర శిక్షణ పొందిన ఇతడు, ఇప్పుడు స్వతంత్రంగా తనకంటూ ఓ కొత్త సంస్థను నిర్మించుకున్నాడు. ఆ సంస్థ పేరు సెంట్రల్ ముస్లిం లీగ్. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈ సంస్థను పాకిస్థాన్‌లో ఒక రాజకీయ పార్టీగా నమోదు చేశారు. అంతే కాదు, దీనికి పాక్ సైన్యం పరోక్షంగా మద్దతు ఇస్తోందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

### యాకూబ్ షేక్ నేపథ్యం

1972లో పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్‌లో జన్మించిన ఖారీ యాకూబ్, మొదట మదర్సాలో చదువు పూర్తిచేసి మతప్రచారకుడిగా తన జీవితాన్ని ప్రారంభించాడు. అయితే క్రమంగా తీవ్రవాద భావజాలానికి లోనై ఉగ్రవాద మార్గంలోకి మళ్లాడు. 2012లోనే అమెరికా అతడిని అధికారికంగా ఉగ్రవాదిగా గుర్తించింది. అప్పట్లో అతడు లష్కరే తోయిబా కోసం పనిచేస్తున్నాడన్న ఆరోపణలు వచ్చాయి. అంతేకాదు, జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్‌తోనూ అతడికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పలు ఇంటెలిజెన్స్ నివేదికలు చెబుతున్నాయి.

2017లో దిఫా-ఏ-పాకిస్థాన్ కౌన్సిల్ తరపున ఎన్నికల్లో పోటీ చేసిన యాకూబ్ ఓడిపోయాడు. అయినా రాజకీయాల్ని, ఉగ్రవాదాన్ని కలిపి నడిపే ప్రయత్నాన్ని మాత్రం ఆపలేదు. 2025 ప్రారంభంలో ఆఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన సమయంలో, యాకూబ్ తాలిబాన్ పాలనకు వ్యతిరేకంగా ఫత్వా జారీ చేశాడు. ఇదే అంశం పాక్ సైన్యానికి అతడిని దగ్గర చేసింది. అప్పటి నుంచి యాకూబ్‌కు సైన్యం అండగా నిలుస్తోందన్న ప్రచారం మొదలైంది.

ఆపరేషన్ సిందూర్‌లో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 14 మంది మరణించారు. హాఫీజ్ సయీద్‌కు చెందిన రహస్య స్థావరాలు కూడా ధ్వంసమయ్యాయి. ఆ తర్వాత వీరిద్దరూ పూర్తిగా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ప్రస్తుతం వారు పాక్ సైన్యం నిఘాలోనే భద్రంగా ఉన్నారని సమాచారం. ఇదే సమయంలో పాకిస్థాన్ దేశంలో తెహ్రీక్-ఇ-తాలిబాన్, బలూచ్ లిబరేషన్ ఆర్మీ వంటి ఉగ్రసంస్థలు సైన్యానికి పెద్ద సవాలుగా మారాయి. వీటిని అణచివేయడంలో పాక్ సైన్యం విఫలమవుతోంది.

ఈ పరిస్థితుల్లోనే పాకిస్థాన్ మరోసారి పాత పద్ధతికే వెళ్లిందని విశ్లేషకులు చెబుతున్నారు. పాత ఉగ్రనేతలు అయిన హాఫీజ్, మసూద్ ఇక పనికిరారని భావించి, వారి స్థానంలో కొత్త ముఖాన్ని ముందుకు తెచ్చే ప్రయత్నమే ఖారీ యాకూబ్ షేక్ అని అంటున్నారు. ఉగ్రవాదాన్ని రాజకీయాల ముసుగులో దాచిపెట్టి, ప్రపంచాన్ని మభ్యపెట్టే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోందన్న విమర్శలు మరింత బలపడుతున్నాయి.

# ఐబొమ్మ రవి కేసులో వెలుగులోకి వచ్చిన మరో కోణం!

- మొదటి పేజి తరువాయి

రవిని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. ఈ విచారణలో వెలుగుచూస్తున్న విషయాలు దర్యాప్తు అధికారులను కూడా షాక్‌కు గురిచేస్తున్నాయి. తాజాగా ఈ కేసులో మరో విస్తుపోయే విషయం వెలుగులోకి వచ్చింది. రవి కేవలం పైరసీ వరకే పరిమితం కాకుండా, ఇతరుల గుర్తింపు పత్రాలను దొంగిలించి భారీ అక్రమాలకు పాల్పడ్డాడన్న అనుమానాలు బలపడుతున్నాయి.గతంలో పోలీసుల ముందు రవి ఇచ్చిన వాంగ్మూలంలో... 'ప్రహ్లాద్ వెల్లేల' అనే వ్యక్తి తన రూమ్‌మేట్ అని, ఐబొమ్మ నిర్వహణలో అతడికి కూడా పాత్ర ఉందని చెప్పాడు. అయితే విచారణ ముందుకు సాగిన కొద్దీ, రవి చెప్పిన మాటలన్నీ అబద్ధాలేనని తేలింది. వాస్తవానికి ప్రహ్లాద్‌కు ఏమాత్రం తెలియకుండానే అతడి పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి కీలక డాక్యుమెంట్లను రవి దొంగలించినట్లు పోలీసులు గుర్తించారు.ఈ దొంగిలించిన పత్రాలతో ప్రహ్లాద్ పేరుపై నకిలీ పత్రాలు సృష్టించి, బ్యాంక్ ఖాతాలు తెరవడం, ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించడం, వెబ్‌సైట్ కార్యకలాపాలకు ఉపయోగించుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కోణంలో నిజాలను వెలికితీసేందుకు బెంగళూరులో నివసిస్తున్న ప్రహ్లాద్‌ను ప్రత్యేకంగా పిలిపించారు.రవి ఎదుటే ప్రహ్లాద్‌ను కూర్చోబెట్టి పోలీసులు విచారణ చేపట్టగా, అతడు ఇచ్చిన స్టేట్‌మెంట్ అధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. తనకు రవి ఎవరో తెలియదని, తామిద్దరం ఎప్పుడూ రూమ్‌మేట్స్‌గా ఉండలేదని ప్రహ్లాద్ స్పష్టంగా చెప్పాడు. తన పేరుతో పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వాడుతున్నారన్న విషయం తెలిసి తీవ్రంగా కలత చెందానని పోలీసులకు వివరించాడు. తన డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసి అక్రమాలకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు కూడా చేశాడు.

ఈ పరిణామాలతో ఇమంది రవి చేసిన నేరాల జాబితా మరింత పెద్దదిగా మారుతోంది. పైరసీతో పాటు ఐడెంటిటీ థెఫ్ట్, ఫోర్జరీ, మోసాలు వంటి తీవ్రమైన ఆరోపణలు అతడిపై నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే తరహాలో ఇంకెంతమంది అమాయకుల డాక్యుమెంట్లు దుర్వినియోగం అయ్యాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో రాబోయే రోజుల్లో మరిన్ని సంచలన విషయాలు బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# ఒకేసారి 52 ఉపగ్రహాలను ప్రయోగించిన రష్యా

- మొదటి పేజి తరువాయి

కక్ష్యలో ప్రవేశపెట్టింది. వీటిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) కోసం రూపొందించిన ఒక విద్యా ఉపగ్రహం కూడా ఉండటం గమనార్హం.ఈ ప్రయోగంలో భాగంగా యూఏఈకి చెందిన QMR`KWT`2 ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. రష్యా, యూఏఈ, కువైట్ మధ్య సహకారాన్ని పెంచడంతో పాటు అరబ్ దేశాల్లో అంతరిక్ష పరిశోధనల పట్ల ఆసక్తిని పెంపొందించడం, అమెచ్యూర్ రేడియో బ్రాడ్‌కాస్టింగ్ సేవలు అందించడం ఈ ఉపగ్రహం ముఖ్య ఉద్దేశమని స్పుత్నిక్స్ గ్రూప్ ప్రతినిధులు తెలిపారు.వీటితో పాటు సముద్రంలో నౌకల కదలికలను గుర్తించేందుకు రష్యా తన శాటిలైట్ ఆధారిత ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ వ్యవస్థను మరింత విస్తరించింది. ఇందులో భాగంగా పదుల సంఖ్యలో క్యూబ్‌శాట్ 3ఖ ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ టెక్నాలజీని పరీక్షించేందుకు సిట్రో-టీడీ ఉపగ్రహాలను కూడా ప్రయోగించినట్లు కంపెనీ పేర్కొంది.ఈ ప్రయోగంలో ఏఐఎస్‌టీ-2టీ సిరీస్‌కు చెందిన రెండు ఉపగ్రహాలు ప్రధానమైనవి. ఇవి భూమి ఉపరితలాన్ని ఫోటోలు తీసి,

డిజిటల్ మ్యాప్‌లను రూపొందించడంలో సహాయపడతాయి. అగ్నిప్రమాదాలు, వరదలు వంటి ప్రకృతి విపత్తులను పర్యవేక్షించేందుకు కూడా ఉపయోగపడతాయి. కనీసం ఐదేళ్ల పాటు పనిచేసేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు.

# ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మంతెన సత్యనారాయణ రాజు

- మొదటి పేజి తరువాయి

దగ్గర చేసే ప్రయత్నంలో ముందుండి పనిచేస్తున్నారు. మందులపై ఆధారపడకుండా ఆహార నియమాలు, జీవనశైలి మార్పుల ద్వారా అనేక రుగ్మతలకు ఉపశమన మార్గాలు చూపించారు. విజయవాడ సమీపంలోని ఉండవల్లి కరకట్టపై ఏర్పాటు చేసిన 'ప్రకృతి చికిత్సాలయం' ద్వారా వేలాది మందికి సేవలందించారు. అలాగే విజయవాడ, నరసాపురం ప్రాంతాల్లో కూడా ఆయన ఆధ్వర్యంలో ఆరోగ్యాలయం కేంద్రాలు పనిచేస్తూ ప్రజలకు వైద్య సహాయం అందిస్తున్నాయి. టీవీ చానళ్లు, యూట్యూబ్ చానళ్ల వంటి వివిధ మాధ్యమాల ద్వారా కూడా ఆయన ప్రకృతి వైద్య విధానాన్ని విస్తృతం చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల్లో ప్రకృతి వైద్యానికి ప్రత్యేక స్థానం కల్పించాలనే లక్ష్యంతోనే ఈ నియామకం చేసినట్లు సమాచారం. ఆధునిక వైద్యం తో పాటు ప్రత్యామ్నాయ చికిత్సా విధానాలను సమన్వయం చేస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేయాలన్న దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

### కార్టూనిస్ట్ శ్రీధర్ కు కూడా కీలక పదవి

ఇదే సమయంలో, మాస్ కమ్యూనికేషన్ రంగంలో అనుభవం ఉన్న పోచంపల్లి శ్రీధర్ రావును కూడా ఏపీ ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. సమాచార ప్రసారం, ప్రజలతో ప్రభుత్వ కార్యక్రమాల అనుసంధానం వంటి అంశాల్లో ఆయన ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనున్నారు. పోచంపల్లి శ్రీధర్ రావు అంటే ఎవరో కాదు... ప్రముఖ కార్టూనిస్ట్ గా ఆయన పేరుప్రఖ్యాతులు అందుకున్నారు. ఈనాడు దినపత్రికకు సుదీర్ఘకాలం సేవలు అందించారు.మంతెన సత్యనారాయణ రాజు, పోచంపల్లి శ్రీధర్ రావు ఇద్దరూ రెండేళ్ల పాటు ఈ సలహాదారు పదవుల్లో కొనసాగనున్నారు. ప్రజారోగ్యం, సమాచార వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకాలు దోహదపడతాయని భావిస్తున్నారు.

# బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం

- మొదటి పేజి తరువాయి

సంస్కృతి, గుర్తింపులకు ముప్పుగా పరిణమిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు బ్యాంకుగా చూస్తోందని ఆయన ఆరోపించారు.ఆ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తోందని విమర్శించారు. అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు.బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు.

# రిటైర్మెంట్ హోమ్ లో మంటలు.. ఇండోనేసియాలో 16 మంది వృద్ధుల మృతి

- మొదటి పేజి తరువాయి

చుట్టుపక్కల వారు సమాచారం అందించడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

మంటల ధాటికి అప్పటికే 16 మంది వృద్ధులు మృతి చెందారు. అగ్నిమాపక సిబ్బంది హోమ్ లోని 15 మందిని కాపాడి ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను గుర్తించి బంధువులకు అప్పగించేందుకు చర్యలు చేపట్టామని పోలీసులు తెలిపారు. ప్రాథమిక పరిశీలనలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు తేలిందని, పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు.

# ఏపీలో నేరాలు బాగా తగ్గాయి

- మొదటి పేజి తరువాయి

అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అలాగే మత్తు పదార్థాల రవాణాపై దృష్టి సారించి గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాను కట్టడి చేయడంలో కూడా గణనీయమైన విజయాలు సాధించామని చెప్పారు. దొంగిలించిన మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో సాంకేతికతను ఉపయోగించి వేల సంఖ్యలో ఫోన్లను బాధితులకు తిరిగి అందించామని వివరించారు.రాబోయే రోజుల్లో పోలీసింగ్ వ్యవస్థను మరింత ఆధునికంగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ స్పష్టం చేశారు. వచ్చే పదేళ్లలో పోలీసింగ్ ఎలా ఉండాలి? ఎలాంటి మార్పులు అవసరం? సాంకేతికతను ఎలా వినియోగించాలి? అనే అంశాలపై రెండు రోజుల పాటు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్‌షాప్ జరగనుందని, ఇందులో పోలీసు విధుల్లో మార్పులు, ఆధునిక టెక్నాలజీ వినియోగంపై లోతైన చర్చలు జరుగుతాయని చెప్పారు. ప్రజలు నిజంగా కొత్త పోలీసింగ్ విధానాన్ని ప్రత్యక్షంగా చూడగలిగేలా ఈ కార్యక్రమం ఉంటుందని అన్నారు.

చట్టం ముందు అందరూ సమానమేనని డీజీపీ మరోసారి స్పష్టం చేశారు. ఎవరు చట్టానికి విరుద్ధంగా వ్యవహరించినా, ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగిస్తూ మావోయిస్టు కార్యకలాపాలను కూడా కట్టడి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేయడం ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు.సైబర్ నేరాలపై కూడా డీజీపీ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాల వెనుక చైనా కేంద్రంగా పనిచేస్తున్న పెద్ద ముఠాలు ఉన్నాయని చెప్పారు. మోసం జరిగిన వెంటనే బాధితుల డబ్బు విదేశాలకు తరలిపోతుండటంతో ఆ మొత్తాన్ని తిరిగి రాబట్టడం చాలా కష్టంగా మారుతోందని తెలిపారు. అందుకే ప్రజలు ఎలాంటి ఆన్‌లైన్ లావాదేవీల్లోనైనా అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

మొత్తంగా మహిళల భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ, సైబర్ నేరాల అడ్డుకట్ట, నేరాల నియంత్రణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. ప్రజల సహకారం ఉంటే రాష్ట్రాన్ని మరింత సురక్షితంగా మార్చగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
రాయలసీమ
వై.ఎస్. ఆర్. కడప । కర్నూలు । అనంతపురం
అన్నమయ్య జిల్లా । నంద్యాల । సత్యసాయి జిల్లా

# ఇంటర్ రెండవ సెమిస్టర్లో మదర్ థెరిసా కళాశాల విద్యార్థుల విజయకేతనం

పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 29,ఎస్వీ యూనివర్సిటీ ఆదివారం విడుదల చేసిన మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాలలో మదర్ థెరిసా కళాశాల విద్యార్థులు బిసిఏ నందు సుహితశ్రీ 9.13,నసీరాభాను 9.08,శృతి 9.05,మేఘన 9.03,సత్య 8.95,బికామ్ నందు అక్షయ 9.40,పావని 8.94,బీబీఏ నందు సారా ఫాతిమా 9.19, జ్ఞాన ప్రసన్న 8.91, బిసిఏ నందు నందిని 8.89,జి.ఎస్.జి.పి.ఏ సాధించి కళాశాల స్థాయిలో టాపర్స్ గా నిలిచారు.బిసిఏ,బీబీయే,బికామ్,బీఎస్సీ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ నందు 220 డిస్టింక్షన్లు,128 ప్రథమ శ్రేణి నందు ఉత్తీర్ణులైనారని కళాశాల ప్రిన్సిపాల్ మధుసూధన రావు తెలిపారు.ఈ విజయానికి కారకులైన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఆధ్యాపకులను కరెస్పాండెంట్ డాక్టర్ రవీంద్రబాబు,చైర్మన్ ఎమ్.సునీల్,అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి అభినందించారు.





## ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ గా ఘన విజయం సాధించిన రాము గుప్తా శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

.శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,డిసెంబర్, 29 : ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ బలపరిచిన ప్యానల్ సభ్యులలో శ్రీకాళహస్తి అరుణ మెడికల్స్ అధినేత రాము గుప్తా ఘన విజయం సాధించిన సందర్భంగా శ్రీకాళహస్తి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని ఫార్మసిస్ట్ మరియు కెమిస్ట్ ల యొక్క చిన్న చిన్న సాంకేతిక సమస్యలకు పరిష్కారం చేయాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మన మధుసూదన్ రావు, కార్యదర్శి కొండేటి గోపాల్, కోశాధికారి పెళ్లూరు కార్తిక్ రెడ్డి, సీనియర్ సభ్యులు ఆనంద రాజ్ గుప్తా, అమర జనార్దన్ రావు, నరసింహ రాజు (నంద),చక్రపాణి, ప్రసాద్ రావు, చిన్నారావు, చరణ్, పి ఎమ్ చంద్ర, అప్సర్ బాషా, శ్రీనివాసులు, మహేంద్ర నాథ్ రెడ్డి, ప్రకాష్, మునిరెడ్డి, బద్రీనాథ్, సూర్య, మౌనిష్, వంశి, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి మృతి




కొవ్వూరు పెన్ పవర్ డిసెంబర్ 29. టీ తాగేందుకు ఓ కేఫ్ కి బైక్ లో వెళ్తుతుండగా ప్రమాదానికి గురై అక్కడికక్కడే దుర్మరణం చెందిన గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీలో డిప్లమా చదువుతున్న విద్యార్థి సమీర్ సమీర్ స్టోబిడి కాలనికి చెందిన యువకుడు ఉద్దేశాన్ని కోవూరు ప్రభుత్వం ఆసుపత్రికి తరలించిన పోలీసులు శోక సంద్రం లో కుటుంబ సభ్యులు

## రైతులకు యూరియా బస్తాలు పంపిణీ



పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 29 పెళ్లకూరు మండలంలోని తాళ్వాయిపాడు పంచాయతీలో సోమవారం కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న యూరియా బస్తాలను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ల ఆదేశాల మేరకు నాయుడుపేట ఏఎంసీ వైస్ చైర్మన్ కిలారి గోపాలకృష్ణ యాదవ్,చిల్లకూరు పిఏసిఎస్ డైరెక్టర్ పెళ్ళకూరు గోపాలకృష్ణ లు రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.రైతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.రైతులకు అవసరమైన యూరియా బస్తాలను సకాలంలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి సిబ్బంది రాహుల్, నాయకులు బాలయ్య,భాస్కర్,గంగాబత్తిన శ్రీనివాసులు,కన్నడి శ్రీనివాసులు, కర్పూరం వెంకటాచలపతి,వేంపల్లి వెంకటేశ్వర్లు,నెలవల ప్రసాద్, ముసునూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో శ్రీవాణి, పద్మావతి విద్యార్థుల విజయం

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 29,2025వ సంవత్సరం జూన్ నెలలో జరిగిన డిగ్రీ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీవాణి, పద్మావతి డిగ్రీకళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని కళాశాల కరెస్పాన్డెంట్ కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు.ఈ ఫలితాల్లో బిఎస్సి కంప్యూటర్ అప్లికేషన్స్ గ్రూపు నుండి వర్షిత 97శాతం, బీసీఏ గ్రూపు నుండి ఆఫ్రా 91,హాసిని 90,బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ నుండి సమీనా 96,నందిని 93, హర్షిత 92,నీరోష 90,బిఎస్సి హార్టికల్చర్ నుండి భావన 96 శాతం,శిరీష 96,మేరీ మృదుల 93, స్ఫూర్తి 93,ధనలక్ష్మి 93 శాతం సాధించారని ఆయన తెలిపారు.అదేవిధంగా ఈ ఫలితాలలో కళాశాల నుండి డిస్టెన్స్ 79మందికి,ప్రథమ శ్రేణిలో 87మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఇంతటి విజయానికి కారకులైన అధ్యాపక బృందాన్ని,విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్సి.పి.శ్రీవాణి అభినందించారు



## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , డిసెంబర్, 29 : ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖలో జరిగే 18వ అఖిల భారత సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య పిలుపునిచ్చారు. సిఐటియు అఖిల భారత మహాసభలకు సంఘీభావంగా సోమవారం పట్టణంలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. కార్మిక చట్టాలను కాలరాస్తున్న మోడీ మెడలు వంచేందుకు కార్మికులంతా ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. నాయకులు గంధం మణి, కుమార్, వెంకటేష్, వేణు, సుబ్రమణ్యం, ప్రసాద్, గురునాధం, సీ.గురవయ్య తదితరులు పాల్గొన్నారు.




## భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ స్వాగతం పలికిన కోలా ఆనంద్

శ్రీకాళహస్తి , పెన్ పవర్, డిసెంబర్, 29దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుని పుణ్యక్షేత్రానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పెద్దలు లిశ్రీ తరుణ్ చుగ్ ఆలయ అతిథి గృహం వద్ద భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆత్మీయ స్వాగతం తెలియజేయటం జరిగనది. ఆలయం నందు వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీకాళహస్తీశ్వర స్వామి-అమ్మవార్ల దర్శనం తదనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, మరియు ఆలయ అధికారులతో కలిసి వారికి స్వామి అమ్మవార్ల చిత్రపఠం, తీర్థప్రసాదాలు అందజేయడం జరిగనది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ రెడ్డి, కోనేటి అయ్యప్ప, సజ్జా హరీష్, సిద్దు రాయల్, శ్రీధర్, రవి రాయల్, దీపక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి నియోజకవర్గం,ఏర్పేడు మండలంలో ఘనంగా జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం

.శ్రీకాళహస్తి, పెన్ పవర్ , డిసెంబర్, 29 :ఏర్పేడు మండలం కందాదు పంచాయతీ లో, ఏర్పేడు మండల జనసేన నాయకులు మునిశేఖర్ సారథ్యంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి జనసేన పార్టీ క్రియాశీల సభ్యులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ జనసేన పార్టీ భవిష్యత్తులో మరింత బలపడేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై విలువైన సూచనలు అందించారు.అలాగే జనసేన పార్టీ ఏర్పేడు మండల అధ్యక్షులు మరియు గుడిమల్లం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు కిరణ్ రామిశెట్టి మాట్లాడుతూ, ఏర్పేడు మండలంలోని ప్రతి పంచాయతీలో ఇలాంటి సమావేశాలు నిర్వహించి కార్యకర్తలకు మరింత చేరువై, వారికి భరోసా ఇస్తూ జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జయప్రకాష్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యులు దండి రాఘవయ్య, కుమార్, పసుపులేటి నవీన్,చిరంజీవి, ఏర్పేడు మండల నాయకులు సురేంద్ర, దిలీప్, వంశీ, మునయ్య, రాజశేఖర్, జమున తదితరులు పాల్గొన్నారు.







## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కి బాత్

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 29.
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని పంట పొలంలో రైతులతో కలిసి వీక్షించి మోదీ రైతులకు మరియు రైతు కూలీలకు అందిస్తున్న పిఎం కిసాన్, ఫసల్ భీమా యోజన,ఎరవులపై సబ్సిడీ, పంటలకు మద్దతు ధర, ఈ నామ్ ,గరీబ్ కళ్యాణ్ యోజన,ఆహార భద్రత లో భాగంగా ఉచిత బియ్యం, ఏవిజి ఆర్ ఏఎం జి (ఉపాధి హామీ పథకం),ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల యోజన పథకాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చేవూరు. వినయ్ నారాయణ, కిసాన్ మోర్చా నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పార్లపల్లి. వెంకటమహేష్ నాయుడు, కిసాన్ మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తాల్లపరెడ్డి. శివకుమార్ రెడ్డి,జొన్నవాడ దేవస్తానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కీలుకుప్ప.శ్రీనివాస్ యాదవ్, దేవల్ల.వెంకటేశ్వర్లు,రైతులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం తొలి చైర్మన్ గా ఏలూరి శిరీష




నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 29.
నెల్లూరు నగరంలోని ప్రముఖ దేవస్థానమైన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం తొలి చైర్మన్ గా ఏలూరు శిరీష ఎంపికయ్యారు. ఈ మేరకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లాంఛనంగా ప్రకటించారు. అనంతరం ఆమె దేవస్థానంలో ఏర్పాటుచేసిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొని ప్రమాణస్వీకారం చేశారు. తెలుగుదేశం పార్టీలో చురుగ్గా పనిచేస్తూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి సన్నిహితంగా ఉన్న నెల్లూరు చెరువు డిస్ట్రిబ్యూటరీ కమిటీచైర్మన్ ఏలూరు శివయ్య నాయుడు సతీమణి ఏలూరు శిరీష కావడం గమనార్హం. పార్టీ పట్ల విధేయతగా పనిచేస్తుండడంతో ఈ మేరకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ కీలక పదవిని వారికి అప్పగించారు. గతంలో వంశపారపర్యంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి చైర్మన్ లను నియమించేవారు. అయితే తొలిసారిగా ప్రభుత్వం నూతనంగా ఇచ్చిన జీవోతో ఆలయ చైర్మన్ ను చైర్మన్ అధికారికంగా నియమించారు.

## ఎన్ టివి రిపోర్టర్ రాజశేఖర్ పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి నల్లపరెడ్డి.

కొవ్వూరు పెన్ పవర్ డిసెంబర్ 29.
సీనియర్ జర్నలిస్టు ప్రస్తుత కోవూరు నియోజకవర్గ ఎన్ టివి రిపోర్టర్ కొలనుకొండ రాజశేఖర్ ఆదివారం రాత్రి గుండె పోటుతో మృతి చందడం జరిగిందివిషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నేడు సోమవారం కోవూరు మండలం, కొత్తూరు రోడ్డు, శ్రీరామ్ నగర్ లోని వారి నివాసానికి వెళ్లి కొలనుకొండ రాజశేఖర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోవైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున రెడ్డి జడ్పీటీసీ సభ్యురాలు శ్రీమతి కవరగి శ్రీలత యాక్టివిటీ జిల్లా కార్యదర్శి నలుబోలు సుబ్బారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు కలువ బాల శంకర్ రెడ్డి గోపిరెడ్డి భాస్కర్ రెడ్డి వేమారెడ్డి శివకుమార్ రెడ్డి గాజుల మల్లికార్జున జానా వెంకటేశ్వర్లు గౌడ్ మావులూరు వెంకటరమణ రెడ్డి, జెట్టి శ్రీనివాసులురెడ్డి గుండపనేని రవి తదితరులు పాల్గొన్నారు



# అపురూప వేడుక.. అభాగ్యుల చెంత

## -ఒకే రోజు తండ్రీకూతుళ్ల జన్మదినం



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,డిసెంబర్, 29 :నేటి యాంత్రిక జీవనంలో పుట్టినరోజు వేడుకలంటే హోటళ్లు, కేక్‌లు, ఆర్భాటాలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. కానీ, శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అన్నలూరు శ్రీకాంత్ మాత్రం తన పుట్టినరోజుతో పాటు తన ముద్దుల కుమార్తె మోనశ్రీ జన్మదినాన్ని అభాగ్యుల చెంత జరుపుకుని ఒక గొప్ప సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. విశేషమేమిటంటే... తండ్రి శ్రీకాంత్, కుమార్తె మోనశ్రీ పుట్టినరోజు ఒకే రోజు కావడంతో, ఈ అరుదైన సందర్భాన్ని ఆదర్శవంతంగా మార్చుకోవాలని అన్నలూరు శ్రీకాంత్, మాధురి దంపతులు నిర్ణయించుకున్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని ఎన్టీఆర్ ఉద్యానవనం సమీపంలో ఉన్న నిరాశ్రయుల ఆశ్రమంలో ఆశ్రమవాసుల మధ్య కేక్ కట్ చేసి ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని వారికి స్వయంగా విందు భోజనం వడ్డించి, వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. అన్నలూరు శ్రీకాంత్ కు ప్రముఖ సంఘం సేవకులు యల్లంపాటి కోటేశ్వరబాబు స్వయానా మామ కావడం విశేషం. అన్నలూరు శ్రీకాంత్ కు యల్లంపాటి కోటేశ్వరబాబు ఆశీస్సులు మెండుగా ఉన్నాయి.

**సేవలోనూ.. ఉపాధిలోనూ మేటి:**

శ్రీకాళహస్తిలో రుచికి, శుచికి మారుపేరుగా నిలిచిన 'సింహపురి దాబా', ఇటీవల ప్రారంభించిన 'బృందావనం రూఫ్ టాప్ రెస్టారెంట్' ద్వారా శ్రీకాంత్ వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేశారు. కేవలం లాభాపేక్షే ధ్యేయం కాకుండా, తన రెండు సంస్థల ద్వారా సుమారు 46 మంది కార్మికులకు ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తూ ఎన్నో కుటుంబాలకు అన్నదాతగా నిలుస్తున్నారు. వ్యాపారంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ... సామాజిక బాధ్యతను మరువకుండా నిరాశ్రయుల మధ్య జన్మదినం జరుపుకోవడం పట్ల పట్టణ ప్రజలు, సామాజిక వేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆత్మీయ వేడుకల్లో ఆశ్రమ నిర్వాహకులు యువకిషోర్, శ్రీకాంత్-మాధురి దంపతుల బంధుమిత్రులు పాల్గొన్నారు. అభాగ్యుల ఆశీస్సులు అందుకోవడం తమకు లభించిన అతిపెద్ద పుట్టినరోజు బహుమతి అని ఈ సందర్భంగా అన్నలూరు శ్రీకాంత్ భావోద్వేగంతో తెలిపారు.



# శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు ట్రస్ట్ చైర్మన్ కొట్టె సాయి కలిసిన స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , డిసెంబర్ ,29 :శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ దేవస్థానం ఆఫీస్ నందు స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేశారు. స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ యాదవ్ మాట్లాడుతు ఏర్పేడు మండలం కాండదు పంచాయతీఈ వర్ష కాలం లో స్వేచ్ఛ ఫౌండేషన్ వద్దకు వచ్చిన సమస్యలను అర్జీ రూపం లో కొట్టె సాయి ప్రసాద్ అందజేశారు. మరొక్క సాయి సామాన్య జనసేన కార్యకర్త నుండి శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ గా ఎన్నికయినా సాయి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొట్టె సాయి ప్రసాద్ మాట్లాడుతు స్వేచ్ఛ ఫౌండేషన్ వంశీ చేస్తున్న ,సేవలు అమోగం అని ఒక పక్కన చిన్న పాటి ఉద్యోగం చేస్తూ సమాజ సేవా చేస్తున్న స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. వాళ్ళు తీసుకోచ్చిన సమస్యలను తొందర్లోనే పరిష్కారం చూబుతానని తెలిపారు .స్వేచ్ఛ ఫౌండేషన్ వంశీ శాలువా మరియు శ్రీకాళహస్తారా ఫోటోతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్ వంశీ యాదవ్ సభ్యులు ఢిల్లీప్ పాల్గొన్నారు.

# తెదేపా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలిగా డాక్టర్ పనబాక లక్ష్మీ గారి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరైన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.





తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 29
రేణిగుంట రోడ్డులోని తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు, మాజీ ఎంపీ, టిటిడి బోర్డు సభ్యులు అయిన డాక్టర్ పనబాక లక్ష్మీ గారి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ %డ% టిటిడి ఎక్స్-ఆఫిషియో బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరై, నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పనబాక లక్ష్మీ గారికి పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణ, ఐక్యత, ప్రజాసేవే తెలుగుదేశం పార్టీ బలం అని స్పష్టం చేస్తూ, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల మధ్యకు మరింత బలంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మికి ఘన సన్మానం

నాయుడుపేట, పెన్ పవర్, డిసెంబర్ 29 తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మికి ఘన సన్మానం జరిగింది. సోమవారం తిరుపతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ కేంద్రమంత్రి,టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పనబాక లక్ష్మికి శాలువాలు,కప్పి పూలమాలలు వేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంటు టిడిపి మహిళా అధ్యక్షురాలు,విజయవాడ కనకదుర్గమ్మ గుడి కమిటీ సభ్యులు పనబాక భూలక్ష్మి దంపతులు, టిడిపి లీగల్ సెల్ న్యాయవాది, నెల్లూరు డిస్టిక్ కోర్టు సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పనబాక గంగరాజు,టిడిపి నాయకులు పనబాక గంగబాబు,కుదిరి రవి తదితరులు పనబాక లక్ష్మికి శాలువాలు కప్పి,పూలమాలలు వేసి,సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

# బుచ్చిలో జగనన్న ప్రచార రథం సందడి

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 29.బుచ్చిలో జగనన్న ప్రచార రథం సందడి చేసింది సంక్షేమ పథకాల ప్రచారం తో ప్రజల్లో ఉత్సాహం నింపింది. గ్రామ వీధులంతా "జయహో జగనన్న!" అంటూ మార్మోగాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి పేదింటి గడపకూ చేరుకున్నాయని ప్రచార యాత్ర సభ్యుడు రాజు వివరించారు. 175 నియోజకవర్గాల్లో జగన్ ప్రభుత్వం సాధించిన పని తీరు, సంక్షేమ ఫలితాలను ప్రజలకు వివరించేందుకు "జగనన్న ప్రచార రథం" గ్రామాలతో పయనిస్తోంది. జగనన్న మళ్ళీ సీఎం కావాలన్న నినాదాలు గగనాన్నంటాయి. రైతుబంధు, అమ్మఒడి, ఇల్లు-ఇల్లునూ వెలుగునింపిన నవరత్నాల పుణ్యఫలంగా ప్రజల విశ్వాసం జగన్ వైపే ఉందని రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు రథ యాత్రకు స్వాగతం పలికారు బుచ్చి జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ రథయాత్ర మండలంలోని పలు గ్రామాలుగా పయనించనుంది. ప్రతి గడపా జగనన్నా సంక్షేమం, ప్రతి హృదయం వైఎస్సార్‌సీపీ ఆశయాలతో తడిసి ఉంటుంది ఇదే ఈ ప్రచార యాత్ర సందేశం.




# తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మికి ఘన సన్మానం

తిరుపతి/పెన్ పవర్/ డిసెంబర్ 29



తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మికి ఘన సన్మానం జరిగింది. సోమవారం తిరుపతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ కేంద్రమంత్రి,టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పనబాక లక్ష్మికి శాలువాలు,కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంటు టిడిపి మహిళా అధ్యక్షురాలు,విజయవాడ కనకదుర్గమ్మ గుడి కమిటీ సభ్యులు పనబాక భూలక్ష్మి దంపతులు, టిడిపి లీగల్ సెల్ న్యాయవాది, నెల్లూరు డిస్టిక్ కోర్టు సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పనబాక గంగరాజు,టిడిపి నాయకులు పనబాక గంగబాబు,కుదిరి రవి తదితరులు పనబాక లక్ష్మికి శాలువాలు కప్పి,పూలమాలలు వేసి,సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు

# విక్రుతమాల చెరువు కబ్జాదారుల అడ్డాగా మారింది...

-పట్టించుకోని అధికారులు.. కబ్జాదారులను అడ్డుకున్న రైతులు..









శ్రీకాళహస్తి, పెన్ పవర్, డిసెంబర్, 29 :
గత రెండు రోజులుగా విక్రుతమాల చెరువును కబ్జా చేస్తున్నా గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం నాడు కబ్జాదారులను విక్రుతమాల రైతులు అడ్డుకున్నారు. రెవెన్యూ వారికి సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదు పబ్లిక్ గా కబ్జా జరుగుతుంటే రెవిన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. వ్యవహరిస్తున్నారని ఆ గ్రామ ప్రజలు రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే ఈ కబ్జా అడ్డుకొని ఈ కబ్జా చేస్తున్న వ్యక్తులపై చట్టం పరమైన చర్యలు తీసుకోవాలని విక్రుతమాల రైతులు డిమాండ్ చేస్తున్నారు. రెవిన్యూ వారు పట్టించుకోకపోతే విక్రుత మాల రైతులు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని అధికారులకు హెచ్చరిక చేశారు.

# మదర్ థెరిసా కళాశాలలో కృత్రిమ మేధస్సుపై 5రోజుల వర్క్ షాపు

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 29,గంగవరం మండలం లోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం కృత్రిమ మేధస్సుపై 5రోజుల వర్క్ షాపు మాస్టింగ్ అప్లైడ్ ఏఐ ప్రారంభమైనట్లు,అలాగే ఇందులో కళాశాల విద్యార్థులు పాల్గొంటున్నట్లు కళాశాల కరస్పాండెంటు డాక్టర్ ఎం.రవీంద్రబాబు తెలిపారు. కృత్రిమ మేధస్సును వినియోగించడంలో ప్రావీణ్యత సాధించడం చాలా అవసరమని కావున ఆ అంశంపైన విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాల్సి ఉన్నదని,కావున ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, కళాశాల లోని సి.ఎస్.సి-ఏ.ఐ మరియు డి.ఎస్ అనే విభాగం నిర్వహిస్తున్నదన్నారు. ఈకార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా బెంగళూరుకు చెందిన జెన్ ప్రాసెస్ అధినేత విజయ్ పవన్ పులి హాజరవు తున్నారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాన్డెంట్ తో బాటు చైర్మన్ ఎమ్.సునీల్, డైరెక్టర్ రాజేంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి,ఏ.ఐ మరియు డి.ఎస్ విభాగపు హెచ్ఓడి లోకేష్ ఇతర అధ్యాపకులు మరియు ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# వవ్వేరు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 29.
బుచ్చిరెడ్డిపాళెం పట్టణం వవ్వేరు గ్రామంలో కౌన్సిలర్ లలిత రెడ్డి, టిడిపి నేత శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ రామకృష్ణ గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, నెల్లూరుకు వెళ్లలేని వృద్ధుల కోసం గ్రామంలోనే కంటి వైద్యం అందించామని, అవసరమున్న వారికి కంటి ఆపరేషన్లు కూడా చేపడుతున్నామని తెలిపారు. త్వరలో తన సొంత ఖర్చులతో కంటి అద్దాలు అందజేస్తామని చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ టెక్నీషియన్ ఈశ్వర్ పవన్ కుమార్, సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ కృష్ణా, నరేష్, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు. గ్రామస్తులు శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# వైకుంఠ ఏకాదశికి సిద్ధమైన శ్రీకోనేటిరాయుని దేవాలయం

పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 29,గంగవరం మండలం లోని కీలపట్ల పంచాయతీలో వెలసిన తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీకోనేటి రాయస్వామి దేవాలయాన్ని మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అధికారులు సిద్ధం చేశారు. ప్రతి సంవత్సరంలాగే ఈ దేవాలయానికి చుట్టుప్రక్కల భక్తులే కాకుండా సుదూర ప్రాంతాల్లో నుండీ భక్తులు పోటెత్తుతారు. గత సంవత్సరం ముక్కోటి ఏకాదశికి దాదాపు 20వేల మంది భక్తులు వచ్చారు. కాగా ఈసంవత్సరం మరింత పెరిగే అవకాశం ఉందని దేవాలయ అధికారులు తెలిపారు. ఈనేపథ్యంలో సోమవారం ఆలయంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు,ఆలయంతో బాటు,ఆలయ గోపురం మరియు ప్రాకారాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. భక్తులకు అవసరమైన త్రాగునీరు,ప్రసాదాలు కూడా సిద్ధమవుతున్న ట్లు తెలిసింది. ఆలయంలోని ఏర్పాట్లు మరియు భక్తుల తాకిడికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా గంగవరం సి.ఐ.ప్రసాద్ ఆలయ అధికారితో మాట్లాడి,తగిన సలహాలు సూచనలు చేశారు. ఇందులో పోలీసు సిబ్బందితో బాటు ఆలయ అధికారి గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# పెరుమాళ్ల పల్లిలో పాడి పశువుల ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం..

.పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 29పెళ్లకూరు మండలంలోని పెరుమాళ్ళపల్లి గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం కింద నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిభిరాన్ని తిరుపతి జిల్లా పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఎం.వి.అనిల్ కుమార్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.వి.అనిల్ కుమార్ గారు పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న వివిధ అభివృద్ధి పథకాలు గురించి తెలియజేశారు. ముఖ్యంగా రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా అమలవుతున్న బహువార్షిక పశుగ్రాసాల సాగును ఉపయోగించుకొని పశువుల ఆరోగ్య పరిరక్షణకు మరియు పశుగ్రాసాల అభివృద్ధికి తోడ్పాటునందించి పాల దిగుబడిని పెంపొందించుకోవాలని తెలియజేశారు మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేకూరుతున్న వివిధ రకాల వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని, గొర్రెలు,మేకలకు



ఇస్తున్న ఉచిత నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని,గ్రామలలో నిర్మించినటువంటి పశువుల త్రాగునీటి తొట్టెలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. జిల్లా పశు గణాభివృద్ధి సంఘం కోవూరు ఉపసంచాలకులు డాక్టర్ శ్రీనివాసులు



గారు పాడి రైతులను ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లింగ నిర్ధారిత వీర్య నాళికలు ఇప్పుడు కేవలం ఒక డోస్ 150 రూపాయలకు మాత్రమే అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా నూటికి 90 శాతం పెయ్యదూడలు మాత్రమే జన్మిస్తాయని తద్వారా త్వరితగతిన పాడి మరియు పాల అభివృద్ధి జరిగి రైతులకు ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన ఉచిత పశు వైద్య శిబిరంలో 186 పశువులకు సాధారణ చికిత్సలు, 50 పశువులకు గర్భకోశ చికిత్సలు, 35 దూడలకు నట్టల నివారణ మందులు, 65 పశువులకు దాణా మిశ్రమము మరియు మందులను ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు సహాయ సంచాలకులు డాక్టర్ పి.దనంజయులు గారు, నాయుడుపేట సహాయ సంచాలకులు డాక్టర్ గోవర్ధన్ రెడ్డి గారు, పునబాక ఇంచార్జ్ డాక్టర్ కే.శరత్ చంద్రా రెడ్డి స్థానిక నాయకులు శేఖర్ నాయుడు, లైఫ్ స్టాక్ అసిస్టెంట్ టీ.జె.రామ్ బాలాజీ, పశువైద్య సహాయకులు రాజ సుబ్రహ్మణ్యం, శ్యామ్ కుమార్, మణికంఠ, అశోక్, పాడి రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు

## తిరుమల వైకుంఠ ఏకాదశి సందర్భంగా జియో ట్యాగ్ విధానం ద్వారా తప్పిపోయిన బాలుడు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింపు

తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 29తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా చిన్న పిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఉండేందుకు తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు తిరుమలలో జియో ట్యాగ్ విధానం అమలు చేయడంతో పాటు, ప్రత్యేక అధికారులు మరియు మహిళా సిబ్బందిని నియమించడం జరిగింది.ఈ క్రమంలో ఈరోజు తిరుమలలోని బీడీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద దర్శనార్థం వచ్చిన కౌశిక్ (వయస్సు 5 సంవత్సరాలు) అనే బాలుడు తప్పిపోయినట్లు తండ్రి వెంకటేష్, పెర్ణంబట్టు (తమిళనాడు రాష్ట్రం) పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు తక్షణమే స్పందించి, బాలుడికి ముందుగా కట్టిన జియో ట్యాగ్ ఆధారంగా అతని స్థలాన్ని గుర్తించి, సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు.ఈ చర్యపై బాలుడి తల్లిదండ్రులు మిక్కిలి సంతోషం వ్యక్తం చేస్తూ, తిరుపతి జిల్లా పోలీస్ శాఖను అభినందించారు



## ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఏగూరు చంద్రశేఖర్

కావలి, /పెన్ పవర్/ డిసెంబర్ 29 కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ఆశీస్సులతో నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన ఏగూరి చంద్రశేఖర్ సోమవారం కావలి ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యేకి ఏగూరి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం నిబద్ధతతో పనిచేస్తానని ఆయన హామీ



ఇచ్చారు.ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే నాయకులకు సముచిత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ప్రతి కార్యకర్త శ్రమించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘూదీ కావలి లో "రాధా రామ్" సినిమా షూటింగ్

కావలి, /పెన్ పవర్/ డిసెంబర్ 29 కావలి పట్టణం లో కచ్చేరిమిట్ట లోని సిరాజ్ మొగల్ బేగ్ గారి నివాసం లో నిడిముసలి అనసూయమ్మ సమర్పణ లో సన్ సోర్స్ స్టూడియో సమర్పణలో కాంతి కుమార్ స్వీయ దర్శకత్వంలో మరియు హీరోగా నటిస్తున్న చిత్రం "రాధా రామ్".ఈచిత్రంలో పల్సర్ ఫేం రమ్యారాజ్ నయెనిక హీరోయిన్లు గా నటిస్తున్నారుడ ఈ చిత్రం మొదటి షెడ్యూల్ హైదరాబాదులో పూర్తి చేయడం జరిగింది. రెండవ షెడ్యూల్ నెల్లూరు పట్టణంలో పూర్తి చేయడం జరిగింది.మూడవ షెడ్యూల్ ఈరోజు కావలిలో విజయవంతంగా ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మెగల్ సిరాజ్ బేగ్ గృహములో మరియు ఆనంద్ హాస్పిటల్ లో షూటింగ్ పూర్తి చేసారు. చివరి షెడ్యూల్ బుచ్చిరెడ్డిపాలె జనవరి మెదటి వారంలో పూర్తి కానుంది. ఈ చిత్రంలో హీరోగా కాంతి కిరణ్ తండ్రి పాత్రలో ప్రముఖ సినీ నటులు రిటైర్ డెప్యూటి తాసిల్దార్ సిరాజ్ మొగల్ , తల్లి పాత్రలో రంగస్థలం సిని నటి లక్ష్మి అన్నపాత్రలో ప్రముఖ నటులు గూడూరు కిషోర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.సి.బి.ఐ వర్సెస్ లవర్ మూవి మరియు మరెన్నో సినిమాలకు పనిచేసిన ఛాయగ్రహకులు సర్వేపల్లి వెంకయ్య ,ఈ చిత్రం నిర్మాణం తన భుజాలపై వేసుకున్న ఆల్ ఇండియా సినీ హీరో సుమన్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఎస్.కె రషీద్ గారూ ఈ చిత్రంకు కోడైరెక్టర్ గా ,మేకప్ ఉమెన్ గా సంజన,మరియు ఇతర సాంకేతికనిపుణులు పని చేసి షూటింగ్ ను దిగ్విజయంగా పూర్తిచేశారు.ఈ షూట్ షూంటింగ్ ప్రారంభంలో రాయపాటిపాటి దిలీప్ క్లాప్ కొట్టారు. ఈ షూటింగ్ కార్యక్రమానికి డావ పాదర్తి నాగరాజు,మరియు పెట్టుగాని రమేష్ పాల్గొన్నారు

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంధించి శిక్షణ కార్యక్రమం

వలేటివారిపాలెం /పెన్ పవర్/ డిసెంబర్ 29 స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని బిఎల్వో లు, బూట్ లెవెల్ అధికారులకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్వో నయిమ్ అహ్మద్ మాట్లాడుతూ చనిపోయిన వారి ఓట్లను గుర్తించి తొలగించాలని అన్నారు. అర్హులైన ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాదు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ప్రకాశం జిల్లాలో కలిసిపోయాం ఇదిగో కొత్త నోటిఫికేషన్

కందుకూరు, /పెన్ పవర్/ డిసెంబర్ 29 కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. తాజా పునర్విభజన అనంతరం జిల్లాలు, నియోజకవర్గాల సరిహద్దులను ప్రకటించింది. గతంలో ఉన్నట్లుగానే కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు మండలాలతో కూడిన కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో భాగమైంది కందుకూరు రెవెన్యూ డివిజన్ లో ఈ 5 మండలాలతో పాటు... కొండపి నియోజకవర్గం లోని పొన్నలూరు, మర్రిపూడి మండలాలను కొత్తగా చేర్చారు. ఈ సందర్భంలో... రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని హర్షిస్తూ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఇతర నాయకులకు కందుకూరు నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు

# వైకుంఠ ఏకాదశి భద్రతా ఏర్పాట్లు

**వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల పరిశీలించిన తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్.,**

**- చంద్రగిరి మెట్టు, అప్పలాయగుంట, అలిపిరి పాదాలు ప్రాంతాల్లో బందోబస్తు సమీక్ష.**

**- భక్తుల రద్దీ సమయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు.- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని స్పష్టం చేసిన జిల్లా ఎస్పీ**

**- అన్ని కీలక ప్రాంతాలు కామన్ కమాండ్ కంట్రోల్ సీసీ కెమెరాల అనుసంధానం. టీటీడీపోలీస్ సమన్వయంతో భద్రతా చర్యలు.**

**- వైకుంఠ ఏకాదశి పర్వదినాల నేపథ్యంలో తిరుపతిలో భద్రతా ఏర్పాట్ల పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్.**

– తిరుపతి/పెన్ పవర్/ డిసెంబర్ 29 తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి పర్వదినాలను పురస్కరించుకుని, తిరుపతిలో భక్తుల రాకపోకలు అధికంగా ఉండనున్న నేపథ్యంలో, తిరుపతి జిల్లా ఎస్పి శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు ఈరోజు ఉదయం వివిధ ప్రాంతాల్లో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు చంద్రగిరి శ్రీవారి మెట్టు, అప్పలాయగుంట, అలిపిరి పాదాలు తదితర కీలక ప్రాంతాలను సందర్శించి, భక్తుల సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు విధులు, రద్దీ నిర్వహణ చర్యలను సమీక్షించారు.భక్తులు అధిక సంఖ్యలో వచ్చిన సందర్భాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ మరియు సంబంధిత సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ భక్తులకు అసౌకర్యం లేదా ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అన్ని కీలక



ప్రాంతాలను కమాండ్ & కంట్రోల్ రూమ్‌కు సీసీ కెమెరాల ద్వారా అనుసంధానం చేయడం జరిగిందని, ఈ సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, ఏ చిన్న సమాచారం ఉన్నా వెంటనే కమాండ్ కంట్రోల్‌కు తెలియజేస్తూ విధులు నిర్వర్తించాలని ఎస్పీ గారు సూచించారు.అలాగే, పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో పని



చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వైకుంఠ ఏకాదశి పర్వదినాల సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ అన్ని విభాగాల సమన్వయంతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి, భక్తుల భద్రత, సౌకర్యాలు, శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు.

# ఏడు శనివారాల వెంకన్న వైభవం విశ్వవ్యాప్తం.

**-- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

కొత్తపేట (వాడపల్లి), /పెన్ పవర్/ డిసెంబర్ 29 కోనసీమ తిరుమల శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ వైభవం విశ్వవ్యాప్తం కాబోతుందని, తిరుమల తరువాత తిరుమలలా అభివృద్ధి సాధిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ఆయన ఎంపీ గంటి హరీష్ మధుర్ తో కల్సి వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు ఎంపీ, ఎమ్మెల్యేలకు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ఎంపీ హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఏపీ బిల్డింగ్ అడ్వైసరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, రాజోలు ఇంచార్జి గొల్లపల్లి అమూల్య,ఆకుల రామకృష్ణ, యువనాయకులు బండారు సంజీవ్ తదితర నాయకులతో కల్సి పాల్గొన్నారు. 19 మంది పాలకమండలి కార్యవర్గంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా ముదునూరి వెంకటరాజు, సభ్యులుగా చలుమూరి రాంబాబు(ఆచంట), గంగవరపు పద్మావతి (ఒంగోలు), కాసా చాముండేశ్వరి(కేతరాజుపల్లి), కొల్లుబోయిన శ్రీనివాసరావు (పెద్దాపురం), పెండెం కుమారి (ర్యాలి), పెండ్యాల భవాని (పాలకొల్లు), సలాది నాగేశ్వరరావు (పెదపళ్ల), సరళ సరిత (మోడేకుర్రు), ఏపుగంటి విజయ కుమారి (వాడపల్లి), చింతపల్లి సత్యనారాయణ (మోడుకుర్రు), తమ్మన సాయి ప్రసాద్ (కొత్తపేట), ఎల్లమల్లి చంద్రకుమారి (కొత్తపేట), కొండపల్లి రామచంద్రరావు (తెలంగాణ), శిష్టా సూర్య కుటుంబరావు (ఆత్రేయపురం), దళపర్తి శ్రీ లక్ష్మి (కృష్ణా జిల్లా పామర్రు), గోసాల అప్పలనరస (పాయకరావుపేట) ఆలయ ఎక్సఆఫీసియోగా వాడపల్లి సుందర శేషవతారం (వాడపల్లి) ప్రత్యేక ఆహ్వానితులుగా మసకపల్లి త్రిమూర్తులు (వానపల్లి) చేత దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన పాలకమండలికి ఎమ్మెల్యే బండారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు కొత్తపేట నియోజకవర్గానికి



మాత్రమే పరిమితమైన వాడపల్లి పాలకవర్గం నియామకం ఈనాడు రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించింది అంటేనే ఆలయ వైభవం ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పాలకవర్గ చైర్మన్ గా ముదునూరి వెంకటరాజును నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పించాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఒప్పుకుని వానపల్లికి చెందిన మసకపల్లి త్రిమూర్తులును ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారని, అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే బండారు అన్నారు. అనంతరం సెల్ఫీ పాయింట్ గా అభివృద్ధి చేసిన స్వాతంత్ర సమరయోధుల స్థూపాన్ని ప్రారంభించారు. రూ.80 లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏపీఎస్‌ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్ ను ప్రారంభించారు. రూ.20 లక్షలతో నిర్మించిన జలప్రసాదం కౌంటర్ ను ప్రారంభించారు.రూ.9.25 లక్షలతో నిర్మించిన ప్రసాదం కౌంటర్ ను ప్రారంభించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా వాడపల్లి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడితే పదవులు ఖాయం

### -ఇదే తెలుగుదేశం సిద్ధాంతం -టీడీపీ పార్లమెంటరీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు

### -శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, /పెన్ పవర్/ డిసెంబర్ 29:తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ కమిటీకి కందుకూరు నియోజకవర్గం నుంచి ఇటీవల నియమితులైన సభ్యులు, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు పదవులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యేకు వారంతా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మహబూబ్ బాషా (రూబీ) లు ఎమ్మెల్యే ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక్కొక్కరికి స్వీట్ తినిపించి, శాలువాతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని, పదవులు వాటంతటవే వస్తాయని అన్నారు. పదవులు పొందిన వారంతా పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తూ మరెన్నో ఉన్నత పదవులు పొందేలా కష్టపడాలని ఎమ్మెల్యే నాగేశ్వరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పార్టీలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## డివైడర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





కందుకూరు, /పెన్ పవర్/ డిసెంబర్ 29:కందుకూరు పట్టణంలో 5.43 కోట్ల రూపాయలతో జరుగుతున్న డివైడర్, సెంట్రల్ లైటింగ్, ఇతర అభివృద్ధి పనులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి పామూరు రోడ్డు జంక్షన్ వద్ద పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పామూరురోడ్డు జంక్షన్ లో ఏర్పాటు చేస్తున్న సర్కిల్ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అక్కడి నుంచి పామూరు బస్టాండ్ వైపు నిర్మించిన డివైడర్, కరెంటు స్తంభాలు, డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన మొక్కలను దగ్గరగా గమనించారు. పనులు త్వర త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పామూరు రోడ్డు జంక్షన్ వరకు పనులు పూర్తికాగా, డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చెయ్యాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి దివి కొండయ్య చౌదరి విగ్రహం వరకు పనులను సంక్రాంతిలోపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ గణపతి, ఏఈ బాలాజీ, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, బెజవాడ ప్రసాద్, కాంట్రాక్టర్ గొంది నర్సింగరావు, షేక్ మున్న, తల్లపనేని రవీంద్ర, మంచిరాజు మురళి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం

### -కేబినెట్ ఆమోదంపై హర్షం తెలిపిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు -కందుకూరుపై మాట నిలబెట్టుకున్న కూటమి పెద్దలకు ధన్యవాదాలు

### -జనవరి 4న కందుకూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం-నూతన సంవత్సర వేడుకలను క్రమశిక్షణతో జరుపుకోండి

### -ఇక నిరంతరం యజ్ఞంలా కందుకూరు అభివృద్ధి - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, /పెన్ పవర్/ డిసెంబర్ 29కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపటంపై కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా, కందుకూరు ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పునర్విభజన కమిటీ సభ్యులకు కందుకూరు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజల అభిప్రాయాలు, ఆశలకు అనుగుణంగా తాము చేసిన పోరాటం ఫలించిందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. కందుకూరు చరిత్రలో ఇది మరిచిపోలేని అధ్యాయమని తెలిపారు. డిసెంబర్ 31న కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లాలో కలుపుతూ గెజిట్ విడుదలవుతుందని ఎమ్మెల్యే వివరించారు. కందుకూరు నియోజవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని, అదే సమయంలో తోటివారికి ఇబ్బంది కలగకుండా, శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. కందుకూరు పట్టణంలో 5.43 కోట్ల రూపాయలతో రోడ్ల వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తెలిపారు. గుడ్లూరు రోడ్డు, సింగరాయకొండ రోడ్డులో త్వరలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. తర్వాత కోవూరు రోడ్డు, కనిగిరి రోడ్డులో ఈ పనులు మొదలవుతాయన్నారు. కందుకూరు పట్టణంలో అభివృద్ధి పనుల కోసం మరో 5 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపగా, త్వరలో నిధులు మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. తన చిన్న కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా జనవరి 4వ తేదీన కందుకూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. గుంటూరు శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, గుంటూరు వారి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు కూడా అందిస్తామని చెప్పారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, /పెన్ పవర్/ డిసెంబర్ 29 :కందుకూరు పట్టణం 3 వార్డు, నల్లమల్లివారితోటలో గల సచివాలయాన్ని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. సిబ్బంది ఏ ఏ విధులకు వెళ్లారో అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న సేవలు, పథకాల అమలు గురించి ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కే.అనూషతో కలిసి బృందావనం ప్రాంతంలో వీధులు, డ్రైనేజీ కాలవలను పరిశీలించారు. వీధుల్లో చెత్తను ఏరోజుకారోజు తొలగించాలని అధికారులకు సూచించారు. ఖాళీ ప్లాట్లలో అపరిశుభ్ర వాతావరణాన్ని గమనించారు. ప్లాట్ల యజమానులతో మాట్లాడి పిచ్చి మొక్కలు తొలగించాలని కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు పార్టీ నాయకులు చనమాల శ్రీధర్, శ్యామ్, యన్.లక్ష్మణరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు టివిసి చారిటర్బుల్ ట్రస్ట్ సాయం

.కడియం /పెన్ పవర్/ డిసెంబర్ 29 ప్రతినిధి,వై.నరేష్ ఆపదలో ఆదుకోవడాన్ని మించిన ఆత్మ సంతృప్తి మరొకటి లేదని టివిసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి అన్నారు. మండలంలోని దోసాలమ్మ కాలనీలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో యాల్లంశెట్టి సముద్రుడు , లక్ష్మి లకు చెందిన ఇల్లు పూర్తిగా కాలి, కట్టుబట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న టీవీసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. 10 వేలు రూపాయలు నగదు, 25 కేజీల బియ్యం, దుప్పట్లు, కొత్త బట్టలు సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో తాడాల కృష్ణ కుమార్, కొత్తపల్లి శివాజీ, సాపిరెడ్డి కామేష్, చిరుకూరి రామకృష్ణ, గణేశుల చక్రవర్తి, మార్గాని బలరాం, తూపాటి వరాలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### -అధికారుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం

కందుకూరు, /పెన్ పవర్/ డిసెంబర్ 29:కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిటైర్డ్ ఉద్యోగి ఒకరు, సీటులో కూర్చుని దర్జాగా విధులు నిర్వహిస్తుండడాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గమనించారు. ప్రైవేటు వ్యక్తి ఇక్కడ ఎలా పనిచేస్తున్నారు ? ఎవరు పర్మిషన్ ఇచ్చారు ? ఇంత జరుగుతుంటే మీరేం చేస్తున్నారు ? ఏం తమాషా చేస్తున్నారా ?... అంటూ సబ్ రిజిస్ట్రార్ రామకోటయ్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ప్రైవేటు వ్యక్తులు లోపలికి వస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ ఫీజు కాకుండా, అదనంగా ఏమైనా డబ్బులు వసూలు చేస్తున్నారా అని... అక్కడున్న పలువురిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రశ్నించారు. తమ దగ్గరనుంచి అదనంగా డబ్బులు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్, కార్యాలయ సిబ్బందితో ఎమ్మెల్యే ప్రత్యేకంగా మాట్లాడారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారి దగ్గర అదనంగా ఒక్క రూపాయి వసూలు చేసినా ఒప్పుకునేది లేదని హెచ్చరించారు. కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం, అవినీతిపై ప్రజల నుంచి ఇటీవల ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. ఇకనుంచైనా సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని లేకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వారిని హెచ్చరించారు.

## రైతుల జీవితాల్లో వెలుగులు నింపటమే మా లక్ష్యం

### - మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి

/పెన్ పవర్/ డిసెంబర్ 29 తర్లుపాడు రైతన్నమీ కోసం కార్యక్రమంలో భాగంగా మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి తర్లుపాడు మండలంలోని గానుగపెంట,పోతలపాడు గ్రామలలో రైతన్న మీకోసం కార్యక్రమలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతలపాడు గ్రామంలో మొదటగా 15 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం పోతలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రానికి వ్యవసాయవిధానాల్లోపెరటితోటలపెంపకంపైసంబంధితఅధికారులతోముందుగాప్రసంగించడముందుగ జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలోఐదేళ్ల వైఎస్ జగన్మోహన్రెడ్డిపరిపాలనలో రాష్ట్రంఅన్నివిధాలదివాలాతీసిందన్నారు. ప్రస్తుతంరాష్ట్రానికివస్తున్న పరిశ్రమలయజమానులనురాష్ట్రానికిరానివ్వకుండామోకాలడ్డుతున్నారన్నారు. గతప్రభుత్వహయాంలో జిల్లాలవిభజనజరిగిందన్నారు. అన్నివిధాలఅభివృద్ధిలోవెనుకబడినపశ్చిమప్రాంతమైనమార్కాపురం జిల్లాగాప్రకటించడంలోవివక్షత చూపించారన్నారు. అప్పట్లో మేము ప్రతిపక్షంలోఉండి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలనుకలుపుకొనిజిల్లాసాధన కోసం సుమారు63రోజులపాటు రిలేనిరాహారదీక్షలుచేయడంజరిగిందన్నారు. ఆసమయాలలోపోలీసులతోమమ్ములనుదీక్షలుచేయకుండా లాటిలను ఉపయోగించి మా పై అక్రమ కేసులుబనాయించి పోలీస్స్టేషన్లోబంధించడంజరిగిందన్నారు. అన్ని గ్రామాల్లోనిప్రజలు బాగా ఆలోచించి ఏ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడుతుంది, ఏ ప్రభుత్వం ఉపయోగ పడటం లేదనిగమనించాలన్నారు. నారా చంద్రబాబునాయుడుగారుపరిపాల విధానాన్ని చూసి వైఎస్ఆర్పార్టీ వాళ్లు జీర్ణించుకోలేకకోటిసంతకాల సేకరణ అనే నినాదంతో మెడికల్ కాలేజీలపైగ్రామగ్రామానతప్పట్లతో మేళతాళాలతోఊరేగుతున్నారన్నారు. అలాంటి వారికిమీరేతగిన బుద్ధి చెప్పాలని కోరారు. కూటం ప్రభుత్వం పైమీఆదరాభిమానాలు ఎల్లవేళలా ఉన్నట్లయితే రాష్ట్రం సస్యశ్యామలంగాఅభివృద్ధిచెందుతుందని ఆశాభావంవ్యక్తంచేశారు. ప్రస్తుతం రైతు సోదరులందరూ రసాయనక ఎరువులు ఎక్కువగా వాడటంమూలానభూమితోపాటు, మన ఆరోగ్యాలు కూడాచెడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారు. పూర్వం వ్యవసాయదారులు ఎలా పంటలకు ప్రకృతి విలువలతో కూడినఎరువులనుఉపయోగిస్తున్నారో వాటిని వాడి ఆదాయంతో పాటుమనఆరోగ్యాలుకాపాడుకోవాలి అన్నారు. సీజనల్గా పండించే పంటలకు గిట్టుబాటు ధరలుకలిగే విధంగాప్రభుత్వంకలిగిస్తుందిఅన్నారు. సంబంధిత అధికారులను రైతులు పండించే పంటలపై వారి సలహాలప్రకారంఎరువులనుఉపయోగించిలాభసాటిగామారాలన్నారు. రైతు డీలా పడినట్లు అయితే దేశమేఅన్నివిధాలనష్టపోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నిరందిస్తారన్నారు,ప్రతిరైతుడిమాండ్ తో కూడిన పంటలను సాగుచేసుకోవాలన్నారు,వ్యవసాయ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అగ్రిటెక్లాంటిపరిస్థితికల్పించిందన్నారు. రైతులు బాగుపడాలంటే ఫుడ్ ప్రాసెసింగ్లాంటివిధానాలను అలవర్చుకోవాలనిరాష్ట్రప్రభుత్వం 13వేల కోట్ల రూపాయలతో 38 ఫుడ్ప్రాసెసింగ్పరిశ్రమలనుఏర్పాటు చేసిందన్నారు. ఈపరిశ్రమలను 175నియోజకవర్గాలలోప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తుంది అన్నారు. రైతులు పండించిన ప్రతి పంటను సంబంధిత అధికారులతోనమోదు చేయించుకునికరువుకాటకాలుసంబంధించినప్పుడుకేంద్రప్రభుత్వం నుండి పసలు బీమా లాంటి పథకాల ద్వారా రైతులు ఆర్థికంగా నిలుదొక్కుంటారన్నారు. రాష్ట్రప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో, సూపర్ హిట్ అయింది అన్నారు. 20లక్షలఉద్యోగాలుకల్పించేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటికి వెళ్లి ఏ ప్రభుత్వంమంచిదో మీరే బేరోజు చేసుకోవాలన్నారు. ప్రజా తీర్పుకు మించిన తీర్పు మరొకటి లేదన్నారు. అనంతరం పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛఅయినామార్కాపురంజిల్లాగాప్రకటించినరాష్ట్రముఖ్యమంత్రివర్యులునారాచంద్రబాబునాయుడుగారిచిత్రపటానికిగ్రామమహిళలు, టిడిపి నాయకులు ఘనంగా క్షీరాభిషేకం చేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఓ అన్నమ్మ డిప్యూటీ ఎంపీడీవో జీ రాఘవరావు ఏపీవో రమణి పంచాయతీరాజ్ ఏఈ మహంకాలయ్య పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు ఉపాధి హామీ సిబ్బంది మండల పార్టీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యుడు రావి భాషాపతి రెడ్డి మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాసు కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పి గోపినాథ్ చౌదరి క్లస్టర్ ఇంచార్జి మేకల వెంకట్ మండలంలోని అన్ని గ్రామాల నుండి ముఖ్య

# ఈ ఒక్క డ్రింక్ డైట్‌లో ఉంటే.. ఈజీగా బరువు తగ్గొచ్చు!



ఈ మధ్య కాలంలో చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అధిక బరువు. ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు డైట్‌లు ఫాలో అవ్వడం, జిమ్‌కు వెళ్లడం చేస్తుంటారు. కానీ వాళ్లు ఎంత ప్రయత్నించినా బరువును పూర్తిగా తగ్గించుకోలేరు. అయితే మన పూర్వికుల కాలం నుంచి ఆచరణలో ఉన్న ఒక చిట్కా మాత్రం ఈ సమస్యను పరిష్కరించడంలో సమర్థవంతంగా పనిచేస్తుంది. అదే దాల్చిన చెక్కా నీరు. దాల్చినచెక్క నీటిలోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీవక్రియను పెంచే లక్షణాల కలిగి ఉంటాయి. ఈ నీటిని రోజూ తాగడం ద్వారా జీర్ణక్రియ మెరుగుపడడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది, రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. 2026లో ఫ్యాట్‌లాస్ జర్నీని స్టార్ట్ చేసే వారికి ఈ పానియం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే మీకు మరో గుడ్‌న్యూస్ ఏమిటంటే దీనికి మీరు వందలు, వేల రూపాయలు ఖర్చు చేయాల్సి పనిలేదు. చాలా తక్కువ ఖర్చుతో దీనిని తయారు చేసుకోవచ్చు. బరువు తగ్గడం: బరువు తగ్గాలనుకునే వారికి ఈ పానియం ఎంతో ప్రయోజకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. అలాగే మీకు అతిగా ఆకలి వేయకుండా ఎక్కువ సేపు కడుపు నిండి అనుభవాన్ని ఇస్తుంది. దీని ద్వారా మీరు తక్కువ తినడానికి దోహదపడుతుంది. మీ రోజు వారి ఆహారంతో పాటు మార్నింగ్ ఈ డ్రింక్‌ను తీసుకుంటే దాని ప్రయోజనాలను పొందచ్చువు. రోగనిరోధక శక్తి: దాల్చినచెక్కలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీమైక్రోబయల్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరం ఇన్ఫెక్షన్లు, వైరస్‌లతో పోరాడి శరీరంలోని విషాన్ని బయటకు పంపుతాయి. రోజూ మార్నింగ్ మీరు ఈ నీటిని తాగడం ద్వారా మీ శరీరంలో రోగనిరోధక శక్తి పెరగుతుంది. ఇది మీ శరీరానికి లోపల నుంచి శక్తిని అందిస్తుంది. అలాగే కాలానుగన వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. గట్ హెల్త్ : మీ గట్ హెల్త్‌ను కాపాడడంతో కూడా దాల్చినచెక్క నీరు చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను సున్నితంగా ప్రేరేపించి మనం తిన్న ఆహారాన్ని సమర్థవంతంగా ప్రాసెస్ చేస్తుంది. అలాగే ఉబ్బరం, ఎసిడిటీ, గ్యాస్ వంటి సమస్యల నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఈ డ్రింక్ ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియాను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. గుండె ఆరోగ్యం: ఈ డ్రింక్ రోజూ తాగడం ద్వారా శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. తర్వాత రక్తపోటు కూడా తగ్గుంది. ఇది గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుంది. దాల్చిన చెక్కలో ఉండే ఇన్ఫ్లమేటరీ లక్షణాలు రక్తనాలను రక్షించి గుండె సంబంధించి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తద్వారా మీరు ఎలాంటి గుండె జబ్బుల భారీగా పడకుండా ఉంటారు.



# వెల్లుల్లిని ఇలా తింటే గుండె పదిలం..!

ఉదయాన్నే పరగడుపున ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బల్ని తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయి. వెల్లుల్లిని నమిలి తినడం ఇష్టం లేకపోతే నీటితో కలిపి మింగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లి ముక్కల్ని తేనెలో కలిపి తీసుకోవచ్చు. ఈ రెండిటీని కలిపి తీసుకోవడం వల్ల గుండె నాళాలు ఆరోగ్యంగా మారుతాయి. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది జలుబు, ఫ్లూ, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించబడతాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో ఆరోగ్యకరమైన గుండెను నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. ఉదయాన్నే పరగడుపున ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బల్ని తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయి. వెల్లుల్లిని నమిలి తినడం ఇష్టం లేకపోతే నీటితో కలిపి మింగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లి ముక్కల్ని తేనెలో కలిపి తీసుకోవచ్చు. ఈ రెండిటీని కలిపి తీసుకోవడం వల్ల గుండె నాళాలు ఆరోగ్యంగా మారుతాయి. వెల్లుల్లి టీ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. మరిగించిన నీటిలో వెల్లుల్లి రెబ్బల్ని కలిపి తాగితే రక్తప్రసరణ మెరుగుపడుతుంది. పాలలో వెల్లుల్లి కలిపి మరిగించాలి. ఈ పాలను రాత్రి పడుకునే ముందు తాగితే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా మారుతుంది. ఒక గ్లాసు గోరువెచ్చని నిమ్మరసంలో వెల్లుల్లి రెబ్బలు లేదా వెల్లుల్లి పేస్ట్ కలిపి తాగాలి. దీని వల్ల ధమనులు ఆరోగ్యంగా మారుతాయి. కొంతమందికి పచ్చి వెల్లుల్లి పడదు. అటువంటి వారు వెల్లుల్లిని వేయించి తినొచ్చు. వేయించిన వెల్లుల్లి బీపీని కంట్రోల్ చేస్తుంది. మొలకెత్తిన వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కండరాల్ని బలంగా ఉంచుతాయి. వెల్లుల్లి పొడి చేసుకొని ఆహార పదార్థాల్లో కలిపి తీసుకోవచ్చు. వెల్లుల్లి పొడిని మజ్జిగలో కలిపి కూడా తీసుకోవచ్చు. వెల్లుల్లి రెబ్బల్ని ఆలివ్ ఆయిల్‌లో నానబెట్టి తీసుకోవాలి. ఆలివ్ ఆయిల్‌తో కలిపి తీసుకుంటే గుండె ఆరోగ్యంగా మారుతుంది. వెల్లుల్లి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీన్ని రోజూ తినడం మధుమేహ రోగులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. వెల్లుల్లి జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది శరీరం కొవ్వును వేగంగా కాల్చుడానికి సహాయపడుతుంది. ఉదయం పచ్చి వెల్లుల్లిని క్రమం తప్పకుండా తినడం వల్ల బరువు తగ్గవచ్చు. వెల్లుల్లి శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు కాలేయాన్ని నిర్విషీకరణ చేసి, శరీరాన్ని ఆరోగ్యంగా, శక్తితో నింపుతాయి. ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. కడుపులో గ్యాస్, అజీర్ణం మరియు మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లిలోని యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మాన్ని స్పష్టంగా, ప్రకాశవంతంగా మార్చడంలో సహాయపడతాయి. ఇది జుట్టు రాలడాన్ని నివారించడంలో మరియు జుట్టును బలోపేతం చేయడంలో కూడా సహాయపడుతుంది.

# పల్లీలు వీరు తినకూడదు!



వేరుశెనగకు అలెర్జీ ఉన్నవారు వాటిని తినకుండా ఉండాలని చెబుతున్నారు. ఎందుకంటే అవి గొంతు నొప్పి, చర్మ సమస్యలు, జీర్ణ సమస్యలు, శ్వాస ఆడకపోవడానికి కారణమవుతాయి. కొంతమందికి పల్లీలు పడవు. వీరికి పల్లీలు తినగానే వాంతులు, పెదాలు ఉబ్బడం, నాలుక మొద్దుబారిపోవడం, గొంతు వాచినట్లుగా అవ్వడం జరుగుతుంది. ఇలాంటి వారు పల్లీలకు దూరంగా ఉండటం మేలు. వేరుశెనగ తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. అనేక దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. ఈ ప్రయోజనాలు ఉన్నప్పటికీ, వేరుశెనగకు అనేక ప్రతికూలతలు కూడా ఉన్నాయి. వేరుశెనగకు అలెర్జీ ఉన్నవారు వాటిని తినకుండా ఉండాలని చెబుతున్నారు. ఎందుకంటే అవి గొంతు నొప్పి, చర్మ సమస్యలు, జీర్ణ సమస్యలు, శ్వాస ఆడకపోవడానికి కారణమవుతాయి. కొంతమందికి పల్లీలు పడవు. వీరికి పల్లీలు తినగానే వాంతులు, పెదాలు ఉబ్బడం, నాలుక మొద్దుబారిపోవడం, గొంతు వాచినట్లుగా అవ్వడం జరుగుతుంది. ఇలాంటి వారు పల్లీలకు దూరంగా ఉండటం మేలు. ఆస్తమా వంటి శ్వాస సంబంధ సమస్యలు ఉన్నవారు పల్లీలు తినకపోవడమే మంచిది. ఇది ఈ సమస్యలను మరింత పెంచుతుంది. అందుకే శ్వాస సమస్యలు ఉంటే జీడిపప్పు, బాదం, గుమ్మడి గింజలు వంటివి తినడం మేలు.

పల్లీలు తినగానే కొంతమందికి చర్మంపై ర్యాషెస్ వస్తాయి. ఇలా దద్దుర్లు వస్తే కూడా పల్లీలకు వీలైనంత దూరంగా ఉండటం మేలు. ఫ్యాటీ లివర్ వంటి కాలేయ సంబంధ సమస్యలు ఉన్నవారు కూడా పల్లీలు తినొద్దు. ఎందుకంటే పల్లీలు లివర్‌లో కొవ్వు పెంచి సమస్యను తీవ్రతరం చేస్తాయి. రక్తం పల్చబడటం కోసం కొంతమంది మెడిసిన్ వాడుతుంటారు. ఇలాంటి వారు పల్లీలు తీసుకోకపోవడమే మంచిది. పల్లీలలో ప్రోటీన్ చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది కిడ్నీ సమస్యలను మరింత పెంచుతుంది. అందుకే దీర్ఘకాల కిడ్నీ సమస్యలు ఉన్నవారు పల్లీలకు దూరంగా ఉండాలి. పల్లీలు ఎక్కువగా తింటే బరువు పెరగడం, జీర్ణ సమస్యలు, కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే పల్లీలను మితంగా తీసుకోవడం మంచిది. ఉడికించిన లేదా వేయించిన పల్లీలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కానీ ఉప్పు కలిపిన, డీప్ ఫ్రై చేసిన పల్లీలు అస్సలు తినకూడదు. ఆరోగ్యంగా ఉన్నవారు రోజుకు 50గ్రాముల పల్లీలు తినడం మంచిది. బరువు తగ్గాలని చూసేవారు రోజుకు 30గ్రాములకు మించి పల్లీలు తీసుకోకపోవడమే మంచిది.

# డిన్నర్ చేసిన వెంటనే నిద్రపోతున్నారా?



ప్రస్తుతం నడుస్తున్న బిజీ జీవితంలో ఎవరూ సరైన సమయానికి భోజనం చేయడం లేదు. నిద్ర పరిస్థితి కూడా అంతే. అయితే, రాత్రిపూట సరైన సమయానికి భోజనం చేయడం, నిద్ర పోవడం ఆరోగ్యానికి ఎంతో అవసరమని వైద్యులు చెబుతున్నారు. భోజనానికి, నిద్రకు మధ్య అంతరం ఉండాలని సూచిస్తున్నారు. లేదంటే జీర్ణక్రియ దెబ్బతింటుందని, నిద్ర నాణ్యత దెబ్బతింటుందని చెబుతున్నారు. సరైన సమయంలో భోజనం చేయడం, నిద్ర పోవడం అనేది ఈ ఆధునిక యుగంలో ఎవరికీ సాధ్యం కావడం లేదు. నగరాల్లో ఉండేవారికి మాత్రం ఇది అసాధ్యమనే చెప్పాలి. ఉద్యోగాలు చేసేవారు ఆయా షిఫ్టుల్లో ఆఫీసులకు వెళ్లి.. విధులు ముగించుకుని ట్రాఫిక్ దాటుకుని ఇంటికి వచ్చేసరికి చాలా సమయమే పడుతుంది. దీంతో సరైన సమయానికి భోజనం, నిద్ర అనేవి సాధ్యం కావడం లేదు. కొన్ని కొన్నిసార్లు మొబైల్ లేదా టీవీ చూడటం వల్ల కూడా సమాయానికి భోజనం, నిద్రకు దూరమవుతున్నారు. దీంతో జీర్ణ, జీవక్రియలు దెబ్బతిని మొత్తం ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతున్నాయి. అందుకే సమాయానికి భోజనం చేసి, కొంత సమయం తర్వాత నిద్రకు ఉపక్రమించి మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. సరైన సమయంలో భోజనం చేయడం వల్ల ఆహారం బాగా జీర్ణమవుతుంది. నిద్ర గాఢంగా, ప్రశాంతంగా మారుతుంది. వైద్యుల ప్రకారం.. మంచి జీర్ణక్రియ, మంచి నిద్ర కోసం, రాత్రి భోజనం నిద్రించే సమయానికి రెండు నుంచి మూడు గంటల ముందు తినాలి. ఇలా చేస్తే ఆహారం బాగా జీర్ణమవుతుంది. యాసిడ్, గ్యాస్ లేదా గుండెల్లో మంట వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఉదాహరణకు మీరు రాత్రి 10 గంటలకు పడుకుంటే.. మీరు మీ విందును రాత్రి 7 నుంచి 8 గంటలకు ముగించాలి. మీరు రాత్రి 11 గంటలకు పడుకున్నట్లయితే.. రాత్రి 8 గంటలకు భోజనం చేయడం మంచిది. దీంతో మీరు పడుకునే సమాయానికి పొట్ట తేలికగా మారుతుంది. నిద్ర గాఢంగా పడుతుంది. తిన్న తర్వాత శరీరం దాన్ని జీర్ణం చేసుకోవడానికి సమయం పడుతుంది. మీరు వెంటనే పడుకుంటే జీర్ణక్రియ సరిగ్గా జరగదు. భోజనం చేసిన వెంటనే పడుకోవడం వల్ల కడుపులో యాసిడిటి పెరుగుతుంది. యాసిడ్ రిఫ్లక్స్, గుండెలో మంట, పుల్లని త్రేనుపు వంటి సమస్యలను కలిగిస్తుంది. నిద్రలో శరీరం తనను తాను మరమ్మతు చేసుకుంటుంది. మెదడు విశ్రాంతి తీసుకుంటుంది. హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి. పొట్ట బరువుగా ఉంటే లేదా జీర్ణక్రియ కొనసాగుతుంటే నిద్ర తరచుగా డిస్టర్బ్ అవుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల జీవక్రియ నెమ్మదిస్తుంది. కొవ్వు పేరుకుపోయి, బరువు పెరిగే ప్రమాదం ఉంది. రాత్రిపూట ఉడికించిన లేదా తేలికగా ఉండే కూరగాయలు, పప్పు, కిచిడి, రోటీ లేదా బియ్యం, కొద్దిగా వేడి చేసిన పసుపు పాలు, కొన్ని బాదం లేదా వాల్నట్లు, పెరుగు(తక్కువగా) ఆహారంగా తీసుకోవాలి. సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలి. భారీ భోజనం, వేయించిన, కారం ఎక్కువగా ఉండే ఆహారాలు, తీపి పదార్థాలు, స్నాక్స్, టీ, కాఫీ లాంటి కెఫిన్ పదార్థాలను, తీపి ఎక్కువగా ఉండే పండ్లను రాత్రి పూట తినకూడదు.

# లోన్ తీసుకున్న వ్యక్తి చనిపోతే కుటుంబసభ్యులు చెల్లించాలా?



బ్యాంకుల నుంచి ఇటీవల ప్రతీఒక్కరూ ఏదోక లోన్ తీసుకుంటున్నారు. ఒకవేళ రుణం తీసుకున్న వ్యక్తి మరణిస్తే బ్యాంకులు ఏం చేస్తాయి.. ఎవరి నుంచి లోన్ రికవరీ చేస్తాయి అనే ప్రశ్నలు చాలామందికి ఎదురవుతూ ఉంటాయి. వాటికి సమాధానాలు మనం ఇప్పుడు చూద్దాం. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీఒక్కరూ తమ ఆర్థిక అవసరాల కోసం రుణాలు అనేవి తీసుకుంటూ ఉంటారు. సొంతిల్లు నిర్మించుకోవడానికి హోమ్ లోన్, వ్యక్తిగత అవసరాల కోసం పర్సనల్ లోన్, కారు లేదా బైక్ కొనుగోలు చేయాలనుకుంటే వెహికల్ లోన్, పెళ్లి కోసం మ్యారేజ్ లోన్, చదువుల కోసం ఎడ్యుకేషన్ లోన్, వ్యాపారం కోసం బిజినెస్ లోన్ వంటివి చాలా ఉన్నాయి. బ్యాంకులు కూడా రుణాలు మంజూరు చేసేందుకు ఎగపడుతున్నాయి. తమ వ్యాపారం కోసం కస్టమర్లకు ఫోన్ చేసి మరీ లోన్లు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాయి. అయితే లోన్ తీసుకున్న వ్యక్తి మధ్యలో మరణిస్తే ఆ సొమ్ము ఎవరు చెల్లించాలి అనే ప్రశ్న చాలామందిలో ఉంటుంది. వీటికి సమాధానాలు ఇందులో చూద్దాం. పర్సనల్ లోన్ అన్‌సెక్యూర్డ్ లోన్. లోన్‌తో పాటు బ్యాంకులు లోన్ ఇన్యూరెన్స్ కూడా ఆఫర్ చేస్తాయి. ఒకవేళ లోన్ తీసుకున్న వ్యక్తి మరణిస్తే ఆ లోన్ సదరు ఇన్యూరెన్స్ కంపెనీ చెల్లించాల్సి ఉంటుంది. దీని వల్ల ఇన్యూరెన్స్ ఉన్నా, లేకపోయినా కుటుంబసభ్యులపై భారం అనేది ఉండదు. ఒకవేళ రుణ గ్రహీత పేరుపై ఏమైనా ఆస్తులు ఉంటే వాటిని బ్యాంకులు తీసుకోవచ్చు. లోన్‌కి సరిపడ సొమ్మును తీసుకుని మిగతా సొమ్మును వారసులకు అప్పగించాల్సి ఉంటుంది. ఒకవేల కో -అప్లికేంట్, గ్యారెంటర్ ఉంటే వాళ్లే లోన్ చెల్లించాల్సి ఉంటుంది. ఇక కో-అప్లికేంట్, గ్యారెంటర్ లేనప్పుడు కుటుంబసభ్యులకు బ్యాంక్ లీగల్ నోటీసులు పంపిస్తుంది. కానీ కుటుంబసభ్యులు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇటువంటి సమయాల్లో బ్యాంకులు రుణాలను మాఫీ చేస్తూ ఉంటాయి.

# చేసింది చాలు.. ముందు రంజీ ట్రోఫీకి కోచ్‌గా పనిచేయండి..

## గంభీర్‌పై సీనియర్ క్రికెటర్ షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జట్టులో ప్రయోగాలు శృతిమించాయన్న విమర్శల ఇటు స్వదేశంలోనూ.. అటూ విదేశాల నుంచి కూడా పెరుగుతూనే ఉన్నాయి. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, గంభీర్ కలిసి టీమిండియాను క్రికెట్ ల్యాబ్‌గా మార్చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక ప్లానింగ్‌తో కూడిన మార్పులు కాకుండా, అప్పటికప్పుడు తీసుకునే నిర్ణయాలు జట్టును దెబ్బతీస్తున్నాయని ఇప్పటికే చాలా మంది విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ క్రమంలో గంభీర్ పై సీనియర్ ప్లేయర్ చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయి.

గౌతమ్ గంభీర్ ఇప్పటి వరకు చేసింది చాలు.. ఇక నుంచి రంజీ ట్రోఫీకి కోచ్ గా వ్యవహరిస్తే బాగుంటుంది. రెడ్ బాల్ క్రికెట్ గురించి తెలుసుకోవాలంటే రంజీ చాలా ఉపయోగపడుతుందని సలహా ఇచ్చారు ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్. గంభీర్ వైట్ బాల్ క్రికెట్ లో సక్సెస్ ఫుల్ అయ్యారు కానీ.. రెడ్ బాల్ క్రికెట్ అర్థం చేసుకోవటంలో విఫలమయ్యారు. అందుకోసం రంజీ కోచ్ గా చేస్తే బాగుంటుంది. అక్కడ ఇతర కోచ్ ల తో కలిసి టీమ్ జట్టు కూర్పు ఎలా చేయాలో నేర్చుకోవచ్చునని సలహా ఇచ్చారు. ఇక్కడ చేసింది చాలు.. ఇక రంజీ కోచ్ గా పనిచేయడం మంచిది అనే అర్థంలో షాకింగ్ కామెంట్స్ చేశారు పనేసర్.టెస్టులకు హెడ్ కోచ్ గా ఎవీూ లక్ష్మణ్ ను తీసుకునేందుకు బీసీసీఐ ఆలోచిస్తోందని.. ఈ విషయంలో లక్ష్మణ్ ను సంప్రదించినట్లు వార్తలు వస్తున్న క్రమంలో పనేసర్ చేసిన కామెంట్స్ ప్రాధాన్యత తంతరించుకున్నాయి. ఇండియా ఇటీవల టెస్టు సిరీస్ లలో చాలా దారుణంగా ఫెయిల్ అయింది. సౌతాఫ్రికాపై సొంత గడ్డపైన కూడా దారుణంగా ఓడిపోవడంతో కోచ్ గంభీర్ పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కెప్టెన్ శుభ్మన్ గిల్ పై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు పనేసర్. గిల్ ట్యాలెంటెడ్ ప్లేయర్ అయినప్పటికీ.. అన్ని ఫార్మాట్ లను లీడ్ చేసేంత కాదని అన్నాడు. కోచ్ గంభీర్ ఆధ్వర్యంలో గిల్ కెప్టెన్సీలో టెస్టు క్రికెట్ లో ఇండియా రెండు వైట్ వాష్ లను మూటగట్టుకుంది. న్యూజీలాండ్ పై 3-0, సౌతాఫ్రికాపై 2-0 తో రెండు వైట్ వాష్ లకు గురికావడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో గంభీర్ రంజీ కెప్టెన్ గా వ్యవహరించడం ఉత్తమమని పనేసర్ కామెంట్ చేయడం చర్చనీయాంశంగా మారింది.

# ఒకే మ్యాచ్‌లో 8 వికెట్లు.. ప్రపంచ రికార్డు సృష్టించిన యంగ్ స్పిన్నర్ !




**హైదరాబాద్ పెన్ పవర్:** మట్టిలో మాణిక్యాలు అంటారు కదా.. వరల్డ్ క్రికెట్లోకి అలాంటి ప్లేయర్లు అప్పుడప్పుడు ఎంట్రీ ఇస్తుంటారు. చరిత్రను తిరగరాస్తుంటారు. ఈ ప్లేయర్ కూడా అలాంటోడే. ఒకే ఇన్నింగ్స్ లో.. ఒకే మ్యాచ్ లో 8 వికెట్లు తీయటం మామూలు విషయమా. ఇప్పటి వరకు ఎవరూ అందుకోలేని ఫీట్ ను సాధించి ట్రెండ్ సెట్టర్ గా నిలిచాడు సోనమ్ యెషీ. సోషల్ మీడియాలో ఎవరీ సోనమ్ అంటూ ఫుల్లుగా వెతుకుతున్నారు క్రికెట్ అభిమానులు.భూటాన్ కు చెందిన ప్లేయర్ సోనమ్ యెషీ ఇంటర్నేషనల్ టీ20 చరిత్రలో అరుదైన రికార్డును తనఖాతాలో వేసుకున్నాడు. టీ20లో ఒకే మ్యాచ్ లో 8 వికెట్లు తీసిన మొదటి బౌలర్ గా రికార్డు సృష్టించాడు. గెలెఫు లో జరిగిన మ్యాచ్ లో మయన్మార్ పై 8 వికెట్లు తీసి చరిత్రను తిరగరాశాడు. ఈ ఇన్నింగ్స్ లో సోనమ్ 4178 తో అద్భుత బౌలర్ గా ప్రపంచం దృష్టిని ఆకర్శించాడు. ఫస్ట్ బ్యాటింగ్ ఆడిన భూటాన్ 127 రన్స్ చేసి.. గెలుపు భారం యెషే పైన వేసింది. టీమ్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా జట్టును ఆదుకోవడమే కాదు.. మయన్మ్మ బ్యాటింగ్ లైనప్ ను కుప్పకూల్చేశాడు. 3వ ఓవర్ లో ఫస్ట్ బాల్ కే పైయే ఫియో వై ను పెవిలియన్ కు పంపి.. భూటన్ లో ఆశలు కల్పించాడు. ఆ తర్వాత అదే ఓవర్ లో కోకో లిన్, కెప్టెన్ టెట్ అం గ్ లను కూడా పెవిలియన్ కు పంపించేశాడు. వరుసగా వికెట్లు తీస్తుండటంతో డిఫెండ్ చేసుకుందామనుకున్నా.. 9.2 ఓవర్లకు 45రన్స్ మాత్రమే చేయగలిగారు. యెషీ కి ముందు.. 7 వికెట్లు తీయడం అనేది టాప్ సీలింగ్. కొద్ది మంది మాత్రమే ప్రొఫెషనల్ టీ20 క్రికెట్ (అంటే ఇంటర్నేషనల్, స్థానిక, ఫ్రాంచైజ్ లలో ఆడిన కొందరు మాత్రమే7 వికెట్లు సాధించారు.

# రూ.1,500 నుంచి రూ.7 కోట్లు.. భారత క్రికెట్‌లో ఇంత మార్పా?

**పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవనే దానికి ప్రత్యక్ష ఉదాహరణ భారత క్రికెట్. ఒకప్పుడు క్రికెటర్లు ఉద్యోగాలు చేస్తూనే మ్యాచులు ఆడిన రోజులను చూశాం. ఇప్పుడు ఒక్కసారి జాతీయస్థాయిలో పేరు తెచ్చుకుంటే కాసుల వర్షమే. ఈ సమూల మార్పుల వెనక ఎన్నో కష్టనష్టాలు, ధైర్యవంతమైన నిర్ణయాలు ఉన్నాయనేది కాదనలేని వాస్తవం. మరి టీమ్‌ఇండియా 'ప్రగతి'పై ఓ లుక్కేద్దాం.**




**హైదరాబాద్ పెన్ పవర్:** మూడు దశాబ్దాలకు ముందు.. భారత జట్టు తరపున క్రికెట్ ఆడటం గొప్ప గౌరవం. ఇప్పటికీ అలానే ఉన్నా.. అప్పుడు ఆదాయం అంతంతమాత్రమే. అయినా సరే.. ఆటపై ఉన్న ప్యాషన్‌తో బరిలోకి దిగేవారు. ఓ వైపు క్రికెట్ ఆడుతూనే 9–5 ఉద్యోగాలు చేసిన 'స్టార్లు' ఉన్నారంటే అతిశయోక్తి కాదు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లాడు ఏ డాక్టరో, ఇంజినీరో అయి నాలుగు రాళ్లు సంపాదించుకుంటే చాలని ఆశించేవారు. క్రికెటర్‌గా మారతామంటే కాస్త సంశయం వ్యక్తం చేసేవారు. కానీ, నేటితరం ఆలోచనలు పూర్తిగా మారిపోయాయి. తమ పిల్లలను చిన్నప్పటి నుంచే క్రికెటర్‌గా మార్చేందుకు ప్రస్తుత జనరేషన్ తల్లిదండ్రులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారంటే భారత క్రికెట్ రూపురేఖలు ఏ స్థాయికి చేరుకున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఒకప్పుడు బ్లూచిప్ కంపెనీల్లో ఉద్యోగం సంపాదించి ఐదంకెల జీతం అందుకోవాలని కలలు కనే కుర్రాళ్లు.. 'బ్లూ జెర్సీ' ధరించాలనే లక్ష్యంతో తమ ప్రయత్నాలను ముమ్మరం చేయడం గమనార్హం.

### ఆ గౌరవం వేరు.. ఆ ఆదాయం వేరు

భారత క్రికెట్ అభిమానులకు 1983 వన్డే ప్రపంచ కప్‌ను కపిల్ దేవ్ 'లార్డ్స్'లో ఎత్తుకున్న ఫొటో ఎప్పటికీ గుర్తుంటుంది. కానీ, ఆ రోజుల్లో టీమ్‌ఇండియా ఆటగాళ్లు అందుకొన్న మొత్తాలను చూస్తే ఎవరైనా ఆశ్చర్యపడాల్సిందే. కపిల్, గావస్కర్ రోజుల్లో ఒక్కో మ్యాచ్‌కు ఫీజుగా రూ.1,500తోపాటు రోజువారీ భత్యం రూ.200 చొప్పున వచ్చేది. అప్పటికి బీసీసీఐ వద్ద ఎలాంటి ఫండ్స్ ఉండేవి కావు. 1983లో భారత క్రికెటర్లకు ఇచ్చిన పేమెంట్‌పై సోషల్ మీడియా వేదికగా ఓ నెటిజన్ పెట్టిన షీట్ ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. కుటుంబపోషణ కోసం బ్యాంకులు, రైల్వేస్, పబ్లిక్ సెక్టార్‌లో 'స్పోర్ట్స్' కోటాలో పని చేసేవారు. కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. క్రికెట్ దిగ్గజం గావస్కర్ ఓసారి స్పందిస్తూ 'మేం ఎప్పుడైనా టెస్టు క్రికెట్ మ్యాచ్ సరిగా ఆడకపోతే జట్టులో అవకాశం వచ్చేది కాదు. అప్పుడు 9–5 జాబ్‌కు వెళ్లిపోయేవాళ్లం' అని పేర్కొన్నారు.

### అక్కడినుంచే మార్పు..

1990ల్లో భారత్ ఆడే మ్యాచులను ప్రభుత్వ రంగ సంస్థ దూరదర్శన్ మాత్రమే ప్రసారం చేసేది. అదీనూ బీసీసీఐ అక్కడ తమ స్లాట్‌లను బుక్ చేసుకొని మరీ బ్రాడ్‌కాస్ట్ చేయాల్సి వచ్చేది. అంటే బోర్డే ఎదురు డబ్బు ఇచ్చి మ్యాచ్‌లను ప్రజలకు చూపించేది. క్రికెట్‌ను ప్రమోట్ చేయడానికి అలా చేయాల్సి వచ్చేది. ఎప్పుడైతే జగ్‌మోహన్ దాల్మియా బీసీసీఐ అధ్యక్షుడిగా వచ్చారో సమూల మార్పులు చేశారు. బోర్డు అంటే బెగ్గర్ కాదు.. దేశానికి ఎంతో విలువైన కంటెంట్ ఇస్తోన్న యజమాని అని నిరూపించారు. 1993లో భారత్ – ఇంగ్లాండ్ సిరీస్ ప్రసార హక్కులను ట్రాన్స్‌వరల్డ్ ఇంటర్నేషనల్ అనే సంస్థకు 5.50 లక్షల డాలర్లకు విక్రయించారు. అప్పట్నుంచే భారత క్రికెట్ హవా మొదలైంది. ఇక 2000 నాటికి భారత మ్యాచుల ప్రసార హక్కుల విక్రయంతో బిలియన్ డాలర్లను బోర్డు ఆర్జించింది.

### సెంట్రల్ కాంట్రాక్ట్‌ల ఆలోచన..

రెండు దశాబ్దాల ముందు వరకు ఆటగాళ్లకు నిలకడైన ఆదాయం ఉండేది కాదు. మ్యాచ్ ఆడితే ఫీజు, భత్యం రూపంలోనే కాస్త సంపాదన ఉండేది. కానీ, 2004లో బీసీసీఐ ప్లేయర్ల కోసం 'సెంట్రల్ కాంట్రాక్ట్' విధానాన్ని తీసుకొచ్చింది. దీనిద్వారా ఆటపై మరింత దృష్టి పెట్టేందుకు ఆటగాళ్లకు వెసులుబాటు దక్కింది. తొలుత రూ.50 లక్షలు, రూ.30 లక్షలు, రూ.20 లక్షలతో ప్రారంభమైన ఈ విధానం.. ఇప్పుడు సెంట్రల్ కాంట్రాక్ట్ క్రికెటర్‌కు కనీసం రూ. కోటికి చేరుకుంది. ఇక టాప్ గ్రేడ్ ‘ఎ+’లో ఉంటే ఏకంగా రూ.7 కోట్లను దక్కించుకోవచ్చు. వీటికి మ్యాచు ఫీజులు అదనం. అవి కూడా తక్కువేం కాదు. ప్రస్తుతం ఒక్కో టెస్టు మ్యాచ్‌కు రూ. 15 లక్షలు (2004లో రూ.2లక్షలు), వన్డేకు రూ.6 లక్షలు, టీ20 మ్యాచ్‌కు రూ.3 లక్షల చొప్పున ఫీజు దక్కనుంది. ఇక దేశవాళీలోనూ కుర్రాళ్లు కూడా కనీసం రూ.17 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ అందుకోవడం విశేషం. దీంతో క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకునే యువతరానికి కెరీర్‌పై నమ్మకం ఇచ్చినట్లైంది. ఐపీఎల్ ఎంట్రీ (2008)తో భారత క్రికెట్‌కు జోష్ తెచ్చింది. ప్లేయర్లకు కాసుల వర్షం కురిపించింది. ఇక బీసీసీఐ కార్యదర్శిగా జైషా వచ్చాక.. టెస్టు క్రికెట్‌తోపాటు మహిళా క్రికెటర్లను ప్రోత్సహించిన తీరు ఇక్కడ ప్రస్తావించాల్సిందే. ఇప్పుడు వారు కూడా పురుష క్రికెటర్లతో సమంగా భత్యాలను అందుకోగలుగుతున్నారు.

**చివరిగా:** మొన్నటివరకు మా పిల్లాడు పెద్ద జాబ్ చేస్తే చాలనుకొనే తల్లిదండ్రులు.. ఇప్పుడు క్రికెట్‌నూ కెరీర్‌గా ఎంచుకోవాలని ఆశిస్తున్నారు. అభిమానుల్లో ఉండే క్రేజ్ మాత్రమే కాకుండా.. ఆర్జనలోనూ ఉత్తమంగా మారింది. ఇప్పుడంతా వైభవ్ సూర్యవంశీని ఆదర్శంగా తీసుకొనేవారు లేకపోలేదు. సచిన్ 16 ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇవ్వగా.. 14 ఏళ్ల వయసులోనే వైభవ్ తన ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నాడు. ముమ్మందు ఇలాంటి కుర్రాళ్లు మరింతమంది రావాలని ఆకాంక్షిస్తూ.. హ్యాపీ న్యూఇయర్ టు 2026..

# రోషన్ తండ్రిని మించిన తనయుడు అవుతాడా?





పుత్రుడు జనియించినప్పుడు కాదు ఆ పుత్రుడు తండ్రి పేరు నిలబెట్టినప్పుడే ఆ తండ్రి ధన్యుడు అవుతాడు. సాధారణంగా తల్లిదండ్రులు ఏ రంగంలో అయితే సెటిల్ అవుతారో.. అదే రంగంలో తమ పిల్లల్ని కూడా సెటిల్ చేయాలని ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అందులో భాగంగానే సినీ రంగం గురించి ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సినీ ఇండస్ట్రీలో హీరోలు, హీరోయిన్లు తమకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్న తర్వాత తమ వారసులకు కూడా అదే స్థాయిని కల్పించాలని చూస్తూ ఉంటారు. అలా తల్లిదండ్రుల వారసత్వంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన సెలబ్రిటీలు కొంతమంది తల్లిదండ్రులతో సమానంగా గుర్తింపును సంపాదించుకుంటే.. మరికొంతమంది తల్లిదండ్రులకు మించిన పాపులారిటీ అందుకుని అందరినీ ఆశ్చర్యపరుస్తూ ఉంటారు.ఉదాహరణకు రామ్ చరణ్, ఎన్టీఆర్, ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్ బాబు లాంటి హీరోల పేర్లు ప్రథమంగా వినిపిస్తూ ఉంటాయి. తల్లిదండ్రులకు మించిన పాపులారిటీని సొంతం చేసుకొని ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అలా ఇప్పుడు సినీ బ్యాక్ గ్రౌండ్ తో ఇండస్ట్రీలోకి అడుగు పెడుతున్న కొత్త హీరోలు కూడా ఈ హీరోలను చూసి తమ తల్లిదండ్రులకు మించిన క్రేజ్ దక్కించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిలో సీనియర్ స్టార్ హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ మేక గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరియర్ ను మొదలుపెట్టిన రోషన్ రుద్రమదేవిలో తొలిసారి కనిపించి ఆ తర్వాత నిర్మల కాన్వెంట్ సినిమాలో లీడ్ రోల్ పోషించి ఆకట్టుకున్నారు.

ఆ తర్వాత తన తండ్రి శ్రీకాంత్ 1996లో నటించిన పెళ్లి సందడికి ఆధ్యాత్మిక సీక్వెల్ అయిన పెళ్లి సంద%ఐ% మూవీను 2021లో చేసి హీరోగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఇక నాలుగేళ్ల గ్యాప్ తీసుకొని ఇప్పుడు ఛాంపియన్ అంటూ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సినిమా మంచి విజయం అందుకుంది .ఈ సినిమా సక్సెస్ తో అప్పుడే బడా నిర్మాణ సంస్థ గీత ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ రోషన్ మేకకు తన బ్యానర్ లో సినిమా చేసే అవకాశాన్ని కల్పించారు.ఇక దీన్ని బట్టి చూస్తే ఒక్క సినిమా ఈయనకు భారీ విజయాన్ని అందించడమే కాకుండా వరుస అవకాశాలు అందిస్తోంది అనే కామెంట్లు కూడా వ్యక్తం అవుతున్నాయి. అంతేకాదు సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో కూడా మరో ప్రాజెక్టు ఓకే అయింది.ఇలా వరుసగా అగ్ర నిర్మాణ సంస్థలతో అవకాశం రావడంతో టాలీవుడ్ లో రోషన్ క్రేజ్ మరింత పెరిగిపోయిందని చెప్పాలి.ఇకపోతే విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్న రోషన్ ఈ బ్యానర్లలో సినిమాలు చేసి సక్సెస్ అందుకున్నారంటే ఖచ్చితంగా మరిన్ని బడా ప్రాజెక్టులు ఈయన తలుపు తడతాయి. ఒకవేళ అవన్నీ కూడా కలిసొచ్చాయి అంటే తండ్రి శ్రీకాంత్ ను మించిన తనయుడు అవుతాడు అనడంలో సందేహం లేదు అంటూ ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. మరి ఈ మాటను రోషన్ నిలబెట్టుకుంటారో లేదో చూడాలి.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965